## ఇళ్ళ మధ్యలో మెడిసిన్ వ్యర్థాలు



2 లో..

## లక్ష్మాతండా గ్రామంలో చోరీ

- లక్ష లోపు బంగారం,నగదు అపహరణ
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



2 లో..

గడి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం 08, ఫిబ్రవరి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



### అర్థరాత్రి వచ్చినా ప్రభుత్వ ఆసుపత్రుల్లో

# వైద్యం అందాలి

- ప్రజల్లో నమ్మకం వచ్చేలా వైద్యాధికారులు కృషి చేయాలి
- తీర్థాల, గుదిమళ్ళ పల్లె దవాఖాన భవనాల ప్రారంభోత్సవంలో మంత్రి పొంగులేటి
- ఆరెకోడు తండా లో గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం





2 లో..

**ఖమ్మం సూర్య బ్యూరో :**

అర్థరాత్రి వచ్చినా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందుతుందనే నమ్మకం ప్రజల్లో రావాలని ఆ దిశగా ప్రభుత్వ వైద్యాధికారులు కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో బుధవారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. రూ. 20 లక్షల వ్యయంతో తీర్థాల గ్రామంలో నిర్మించిన పల్లె దవాఖాన, రూ. 20 లక్షల వ్యయంతో ఆరెకోడు తండా గ్రామంలో నిర్మించిన గ్రామ పంచాయతీ నూతన భవనం, రూ. 20 లక్షల వ్యయంతో గుదిమళ్ళ గ్రామ పంచాయతీలో నిర్మించిన పల్లె దవాఖాన నూతన భవనాలకు ప్రారంభోత్సవం చేశారు

## శ్రీ సాయి చేనేత హస్తకళ ప్రదర్శన ను ప్రారంభించిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని



2 లో..

## తెలంగాణలో నేడు స్కూళ్లు, కాలేజీలకు సెలవు..



7 లో..

## గ్రామ పంచాయితీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలి

-ఈ నెల 7నుండి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం
-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక



6 లో..

## పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పనిచేయాలి

-బీజేపీ జిల్లా అధ్యక్షులు కే వి రంగాకిరణ్



6 లో..

# అతిధుల జాడేది?

**సూర్య ప్రతినిధి ఖమ్మం.** ప్రతి ఏటా శీతాకాలంలో వచ్చి చుట్టుపక్కల ప్రకృతిని ప్రజలను కనువిందు చేసే విదేశీ అతిధులు ఇటీవల ముఖం చాటేస్తున్నాయి ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి గ్రామంలో ప్రతి ఏటా వేసవిలో సందడి చేసే సైబీరియా కొంగలు గడిచిన రెండేళ్లుగా ముఖం చాటేస్తున్నాయి. గడిచిన 50 ఏళ్లుగా ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఈ ఊరికి వచ్చే కొంగలు ఈసారి రాకపోవడం వెనుక అనేక రకాల కారణాలను చర్చించుకున్నప్పటికీ వీటన్నింటి వెనుక ప్రకృతి సమతుల్యతలో వ్యత్యాసం చోటుచేసుకోవడమే అసలు కారణంగా చెప్పుకోవచ్చు. ఖమ్మం జిల్లా కేంద్రానికి 12 కిలోమీటర్ల దూరంలో ఉండే ఈ చింతపల్లి గ్రామం అనాదిగా వ్యవసాయాధారిత పల్లెగా వర్థిల్లుతోంది. ఇక ఈ ఊరి నిండా చింతచెట్లు విరివిగా ఉండేవి.



2 లో..

# అతిథుల జాడేది?



అందుకే ఈ ఊరికి చింతపల్లి అనే పేరు వచ్చింది. ఈ చెట్లతో పాటు గ్రామానికి నలు దిక్కులా తివాచీ పరిచినట్లు పచ్చని పంట పొలాలు విరాజిల్లేవి. ఇక్కడికి సమీపంలోనే ఉండే చెరువులు, కుంటలు ఈ పక్షులు చింతలేకుండా జీవించేందుకు కావాల్సిన వనరులను ఏర్పరచేవి. ఇలాంటి వనరులున్న చింతపల్లికి ప్రతీ ఏటా జనవరి నెలలో సైబీరియా నుంచి వేలాదిగా కొంగలు తరలివచ్చేవి. పైలెట్ కొంగలు పరిస్థితి పసిగట్టాయా?

గడిచిన ఐదు దశాబ్దాలుగా చింతపల్లి గ్రామం సైబీరియా కొంగలకు ఆవాసాన్ని కల్పిస్తోంది. తొలుత డిసెంబర్ నెలలోనే కొన్ని కొంగలు ఈ గ్రామ పరిసరాలకు చేరుకుని ఇక్కడి వాతావరణాన్ని పరిస్థితులను చూసుకుని వెళ్లేవి. ఎప్పట్లాగా వీటి ఆవాసానికి డోకాలేదని భావిస్తే అవి మిగతా కొంగలకు గ్రీన్ సిగ్నల్ అందించేవి. ముందుగా వచ్చేవి కాబట్టి వీటిని పైలెట్ కొంగలు అని కూడా సంబోధించేవారు. ఇక ఆ తర్వాత గుంపులు, గుంపులుగా సైబీరియా కొంగలు కొన్ని వేల సంఖ్యలో ఈ పల్లెకు నేరుకునేవి. వచ్చీరాగానే చింత చెట్ల చిటారు కొమ్మలను వెతుక్కుని ఆ కొమ్మల్లో గూళ్లను ఏర్పాటు చేసుకోనెవి ఇలా వచ్చిన కొంగలు ప్రతి రోజూ ఆహారం వేటకు సుదూర ప్రాంతాలకు వెళ్లివచ్చేవి. ప్రధానంగా పాలేరు రిజర్వాయర్ తో పాటు ఇక్కడికి సమీపంలో ఉండే పెద్ద చెరువుల్లో చేపల వేటకు వెళ్లేవి. ఇలా నివసిస్తూ ఆ గూళ్లలో గుడ్లను పెట్టి పొదిగేవి. ఆ పిల్లలు పెరిగి పెద్దయ్యే వరకూ నివశించేవి. తొలకరి వర్షాలు పడే సమయం జూన్ ప్రవేశం వరకు ఉండి ఆ తర్వాత వాటి పిల్లలతో కలిసి సొంతూరుకు బయలుదేరి వెళ్లేవి. ఇలా ప్రతీ ఏటా వచ్చి వెళ్లే కొంగలు ఈ గ్రామ ప్రజల జీవితాల్లో ఒక భాగంగా మారాయి. ఇవి వస్తే గ్రామానికి శుభం జరుగుతుందని, రాని సంవత్సరాల్లో కరువు కాటకాలు తాండవించి అశుభం కలుగుతుందని విశ్వసించేవారు.

**ముఖం చాటేయడానికి కారణాలివే..**

ఎప్పట్లాగే డిసెంబర్ నెలలో వచ్చిన పైలెట్ కొంగలు తిరిగి వెళ్లి మళ్లీ ఒక్క కొంగను కూడా తోడ్కొని రాలేదు. అయితే గడిచిన ఐదు దశాబ్దాలుగా వేసవి బంధువుల్లా వచ్చి విడిది చేసి వెళుతున్న సైబీరియా కొంగలు గడిచిన రెండేళ్లుగా రాకపోవడానికి అనేక కారణాలున్నాయి. పైలెట్ కొంగలు వచ్చి వెళ్లాక ఎప్పుడూ గుంపులు, గుంపులుగా వచ్చే కొంగలు ఈసారి ఎందుకు రాలేదు.? అంటే తొలుత వచ్చిన పైలెట్ కొంగలు ఇక్కడ వాటి ఆవాసానికి ఎప్పట్లాగా అనుకూల పరిస్థితులు లేవన్న విషయాన్ని గమనించినట్లేనన్న విషయాన్ని మనం పరిగణలోకి తీసుకోవాలి. పైలెట్ కొంగలు చింతపల్లి గ్రామంలో ఎన్నడూ లేనంతగా అంతటి ప్రతికూలతలను ఏం గమనించాయన్నదే చర్చనీయాంశం చెరువుల నిండా నీళ్లు పుష్కలంగా కళకళలాడుతున్నా మునుపటిలా ఊరి చుట్టూ పచ్చని పంట పొలాలు మాత్రం లేనేలేవు. ఊరికి నలుదిక్కులా గ్రీన్ కార్పెట్ పరిచినట్లుండే పంట పొలాలు ఇప్పుడు రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారిపోవడాన్ని మనందరం చూస్తూనే ఉన్నాం.

**రియల్ ఎస్టేట్ ప్రభావం**

జిల్లా కేంద్రానికి అనుకుని ఉన్న ఖమ్మం రూరల్ మండలంలో భూముల ధరలకు రెక్కలు రావడంతో పచ్చని పొలాల్లో రియల్ చిచ్చు రాజుకుంది. ఫలితంగా పంటలు పండే పచ్చని పొలాలు క్రమంగా కనుమరుగయ్యాయి. మరో ప్రధాన కారణం ఏంటంటే విపరీతమైన కోతుల బెడద. గ్రామాలకు వెలుపల అటవీ సంపద కుంచించుకుపోతున్న నేపథ్యంలో అడవులనే ఆవాసాలుగా చేసుకొని జీవించే కోతులు, ఇతర జంతువులు ఆహారం కోసం అనివార్యంగా ఊళ్లపై పడే పరిస్థితి ఏర్పడింది. ఇది అన్ని చోట్లా జరుగుతున్నదె పక్షులు చెట్లపై ఏర్పాటు చేసుకున్న గూళ్లను ధ్వంసం చేసి చిన్నాభిన్నం చేయడంలో వానరాలు ధిట్ట పొంచి ఉన్న ఈ ప్రమాదాన్ని కూడా కొంగలు పసిగట్టాయి.

క్వారీల ప్రభావం ప్రకృతి అసమతుల్యతకు మరో కారణం చెట్ల నరికివేత. గతంలో పచ్చని చింత చెట్లతో విరాజిల్లిన చింతపల్లి గ్రామం ఇప్పుడు చింత చెట్లే లేక బోసిబోతోంది. గ్రామం నామకరణానికి కారణమైన చెట్లు ఇప్పుడు కనిపించడం లేదు. ఏ విషయంలోనైనా "గతమెంతో ఘనం" అని చెప్పుకున్నట్లుగా గడిచిన పదేళ్ల కిందటి వాతావరణ పరిస్థితి ఇప్పుడు ఇక్కడ లేనేలేదని చెప్పాలి. పూర్తిగా చింతచెట్లపైనే ఆవాసాలను ఏర్పరచుకుని జీవించే సైబీరియా కొంగలు ఆ చెట్లే కనుమరుగైన దుస్థితితో ముఖం చాటేశాయి వీటికితోడు బ్లాస్టింగ్ చప్పుళ్లు కూడా మరో కారణంగా తెలుస్తోంది. వెంచర్లలో బండ రాళ్లను పగలగొట్టేందుకు చట్టుపక్కల ఏర్పడిన క్వారీల్లో రాళ్లను వెలికితీసేందుకు బాంబ్ బ్లాస్టింగ్ లు నిత్యకృత్యంగా మారాయి. పక్షులు చప్పుళ్ల మధ్య నివశించలేవు ఇలాంటి పరిణామాలు సైబీరియా కొంగల చరిత్రాత్మక పర్యటనకు ఫుల్ స్టాప్ పెట్టాయి

## శ్రీ సాయి చేనేత హస్తకళ ప్రదర్శన ను ప్రారంభించిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని

ఖమ్మం సూర్య బ్యూరో: మయూరిసెంటర్ పెవిలియన్ గ్రౌండ్ మైదానంలో ఖమ్మం ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలతో ఏర్పాటుచేసిన శ్రీ సాయి చేనేత హస్తకళ ప్రదర్శన ను అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని చేతులు మీదుగా ప్రారంభోత్సవం జరిగింది . ఈనెల 28వ వరకే ఉంటుందని ప్రతిరోజు ఉదయం గం౹౹ 10–00 ల నుండి రాత్రి గం౹౹ 9–00 ల వరకు తెరవబడి ఉంటుందని కావున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కంభంపాటి పద్మజ శ్రీనివాస్ కోరారు . ఉత్పత్తిదారులచే నేరుగా తయారీ మరియు అమ్మకలు జరుగుతాయని అన్నారు . పోచంపల్లి , మంగళగిరి చీరాల శారీస్ అండ్ డ్రస్ మెటిరియల్స్ కలంకారి శారీస్ అండ్ మెటీరియల్స్ ఉప్పాడ , నారాయణపేట , గద్వాల్ , మాధవరం , ధర్మవరం , పట్టుశారీస్ , కాశ్మీరీ శారీస్ , కాశ్మీరీ డ్రెస్ మెటీరియల్స్ , బెంగాలి కాటన్ , ఫ్యాన్సి డ్రస్ మెటీరియల్స్ , బాగల్పూర్ శారీస్ %డ% డ్రెస్ మెటీరియల్స్ , కలకత్తా జామ్ ధానీ వర్క్ శారీస్ , కాంత వర్క్ ధారీస్ అండ్ డ్రస్ మెటీరియల్స్ , బంధినీ శారీస్ అండ్ లెహెంగాస్ అండ్ గాగ్రాస్ , బంజారా బ్లౌజ్ పీసెస్ , లక్నో చికాన్ టాప్స్ , అండ్ వర్కు శారీస్ , బెంగాలీ కాటన్ శారీస్ , వరంగల్ , టవల్స్ , తిరుపూర్ టీ షర్ట్స్ , నైట్ పాంట్ , లుగీలు , డోర్ మ్యాట్స్ , కార్పెంట్ , దుప్పట్లు , జైపూర్ బెడ్ షీట్స్ , మీరట్ బెడ్ షీట్స్ , ఖాదీ వస్త్రములు , దివాన్ సెట్స్ , కర్టన్స్ , సోఫాకవర్స్ , మొదలైన వస్తువులతో పాటు కొండపల్లి , ఏటికొప్పాక చెక్కబొమ్మలు , హైదరాబాద్ మంచి ముత్యములు , సారంగపూర్ ఉడెన్ వేర్ , బ్లాక్ మెటల్ , వైట్మెటల్ , 1 గ్రామ్ గోల్డు జ్యువెల్లరీ , వెండి , ఇత్తడి పూజా వస్తువులు , జ్యూట్ బ్యాగులు , లెదర్ బ్యాగులు , జైపూర్ బ్యాంగిల్స్ , మైసూర్ అగర్ బత్తీలు , మైసూర్ రోజ్ వుడ్ , పూటా సామాగ్రి , కాశీ రుద్రాక్షలు కూడా లభించును అని తెలియజేశారు .



## ఖమ్మం మార్కెట్ కమిటీ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన మాటేటి కిరణ్

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్.**

ఖమ్మం నగరంలో మార్కెట్ కమిటీ నూతన సెక్రటరీగా భాధ్యతలను స్వీకరించిన పాడేరు ప్రవీణ్ కుమార్ ను అడ్తి వ్యాపారస్తులు మాటేటి కిరణ్ కుమార్ మర్యాదపూర్వక కలిసి శాలవతో సత్కరించి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమములో మార్కెట్ ఆఫీసర్ తాడేపల్లి చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు .



## అర్ధరాత్రి వచ్చినా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందాలి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వైద్యాధికారులు, సిబ్బంది స్థానికంగా ఉండాలని, కావాల్సిన వసతులు కల్పిస్తామని ఆయన తెలిపారు. ప్రజలను కాపాడుకునే బాధ్యత ఉందని ఆయన అన్నారు. అభయహస్తం కింద 6 గ్యారంటీలు వంద రోజుల్లో ప్రజలకు అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన అన్నారు. ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడ్డ రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ క్రింద వైద్య ఖర్చు రూ. 10 లక్షలకు పరిమితి పెంపు అమలు చేశామన్నారు. త్వరలో మరో 2 కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు, హామీ మేరకు మిగతా కార్యక్రమాల అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నట్లు మంత్రి తెలిపారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా 6 గ్యారంటీలను లబ్ధిదారుల గుమ్మానికి పంపించే బాధ్యత చేపడతామన్నారు. ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు, మహిళలకు రూ. 2,500 పెన్షన్, రూ. 500 లకు గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చామని... ఇచ్చిన తెలంగాణను కాపాడుకుంటామని మంత్రి అన్నారు. అనంతరం మంత్రి పెద్ద వెంకటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించారు. పాఠశాల విద్యార్థినులు స్వాగత నృత్య గేయంతో మంత్రికి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మంత్రి, పాఠశాల కాంపౌండ్ ను త్వరలో నిర్మిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే, పిల్లల తల్లిదండ్రులకు పూర్తి విశ్వాసం కలిగేలా ఉపాధ్యాయులు బోధన చేయాలన్నారు. మన పిల్లలకు ఎలా చదివించాలని తపన పడతామో... అలాగే పాఠశాల విద్యార్థులను చదివించాలన్నారు. త్రాగునీటి సరఫరాకు నియోజకవర్గం మొత్తంగా ఒకే కార్యాచరణ చేసి, సురక్షితమైన త్రాగునీరు అందించుటకు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఆకస్మిక తనిఖీలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, ఇన్ చార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రాములు నాయక్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, పీఆర్ ఇఇ పాండురంగ విఠల్, మిషన్ భగీరథ ఈఈలు పుష్పలత, వాణిశ్రీ, ఖమ్మం రూరల్ ఎంపిపి బెల్లం ఉమ, తహసీల్దార్ రామకృష్ణ, మండల విద్యాధికారి శ్యా%శీ%సన్, ఎంపిడివో రవీందర్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ళ మధ్యలో మెడిసిన్ వ్యర్థాలు

**హాస్పిటల్ వ్యర్థాలను తరలించే ట్రాక్టర్లను పట్టుకున్న కాలనీవాసులు**

ఖమ్మం (సూర్య బ్యూరో): నిన్న రాత్రి సుమారు 9.30 గంటల ప్రాంతంలో హాస్పిటల్స్ వ్యర్థాలను తీసుకుని వచ్చిన ట్రాక్టర్ ఖమ్మం టి.ఎన్.జీ. ఓ కాలనీ నివాస ప్రాంతంలో డంపింగ్ కి పోయే రోడ్ ప్రక్కనే పోసి వెలుతుంటే కాలనీ వాసులు వెంటపడి పట్టుకొని వచ్చి రెండవ పట్టణ పోలీసు లకు ట్రాక్టర్ ను అప్పగించి పోలీస్ స్టేషన్లో కేసు పెట్టినట్లు కాలని వాసులు తెలిపారు. బుదవారం మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, ఏ . ఈ మల్లెల శ్రీనివాస్ వచ్చి హాస్పిటల్ వ్యర్థాలను పరిశీలించారు. డి.ఎం.అండ్.హెచ్. ఓ కి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ సంబంధిత మెడికల్ షాపు మీద కంప్లైంట్ చేస్తాము అన్నారు. భవిష్యత్ లో మరలా ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. డంపింగ్ వలన నీరు కాలుష్యం, గాలి కాలుష్యం అయి కాలనీ వాసులు అనేక అనారోగ్యాలతో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఇక్కడనుండి డంపింగ్ తరలించాలని విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో తొండల సత్యనారాయణ, బొడా వీరన్న, సంద్ర వెంకటేశ్వర్లు, లెనిన్, క్రాంతి, నాగా చారి, కంకణాల బాబు, మద్దినేని నాగేశ్వరరావు, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మాతండా గ్రామంలో చోరీ

**కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (7) :**

మండల పరిధి లక్ష్మాతండా గ్రామానికి చెందిన భానోత్ భాస్కర్ ఆయన సతీమణి ఈరమ్మ ,వీరు ఆదివారం సాయంత్రము, తన కూతురు వద్దకు ఖమ్మం వెళ్లారని , అట్టి విషయాన్ని కొందరు దుండగులు అదునుగా భావించారు .పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి బుధవారం అర్ధ రాత్రి సమయంలో ఇంటి తలుపు కు ఉన్న తాల్లాన్ని పగులగొట్టిన విషయాన్ని, భాస్కర్ ఇంటి ప్రక్కన ఉన్న వాళ్ళు ఉదయాన్నే భాస్కర్ ఇంటి వద్దకు పది సంవత్సరాల బాలిక దీపిక ఇంటి పరిసర ప్రాంతం శుభ్రం చేద్దామనే క్రమంలో ఒక్క సారిగా తలుపు వంక చూడగానే తలుపుకు ఉన్న తాళం పగుల గొట్టినట్టుగా ఉందని ,ఆ బాలిక దీపిక వారి కుటుంబ సభ్యులకు విషయాన్ని తెలిపిందని, వెంటనే ఇట్టి విషయాన్ని , ఖమ్మం వెళ్లిన భాస్కర్ కు దీపిక, కుటుంబ సభ్యులు, భాస్కర్ ఇట్టి విషయాన్ని చరవాణి ద్వారా వివరించగా,వేణు వెంటనే, ఖమ్మం నుండి బయలు దేరిన భాస్కర్ తన స్వగ్రామమైన లక్ష్మాతండా గ్రామానికి చేరుకుని, వెంటనే ఇట్టి విషయం పై కల్లూరు పోలీసులకు సమాచారాన్ని ఇవ్వడం జరిగిందని, ఎస్సై షాకిర్ , ఖమ్మం ఫింగర్ ప్రింట్స్ పోలీసులకు చరవాణి ద్వారా పోలీసులకు సమాచారం అందించగా ,వారు, ఎస్సై షాకీర్ ఘటనా స్థలానికి చేరుకొని, అక్కడ వాతావరణం అంతా క్షుణ్ణంగా పరిశీలించి, వేలి ముద్రలను వారు సేకరించారని బాధితుడు భాస్కర్ తెలిపారు .ఇంట్లో బీరువా పగుల గొట్టి బంగారు ఆభరణాలు, కొంత నగదు, అపహరించారని, బాధితుడు తెలిపారు. ఇట్టి విషయం పై కల్లూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మహాశివరాత్రిఉత్సవాలను ఘనముగా నిర్వహించాలి





## అధికారులనుఆదేశించిన భట్టి

వైరాసూర్యమేజర్ న్యూస్:ఖమ్మం జిల్లా వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క పర్యటించారు స్వగ్రామంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో బట్టి విక్రమార్క దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తన సోదరుడు దివంగత నేత మాజీ పిసిసి అధ్యక్షులు మాజీ ఎంపీ మల్లు అనంత రాములు వర్ధంతి కార్యక్రమం సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క దంపతులు ఆయన సమాధి వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు స్నానాల లక్ష్మీపురం గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా జరిగే జాతర శివపార్వతుల కళ్యాణం ఉత్సవాలకు అన్ని శాఖల అధికారులు ప్రత్యేక ఏర్పాటు చేయాలని కోరారు స్నానాల లక్ష్మీపురం నుంచి వైరా వరకు



నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రధాన రహదారిని పరిశీలించి రహదారిని మహాశివరాత్రి వరకు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోత్ రామ్ దాస్ నాయక్. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గా ప్రసాద్. దొడ్డాపుల్లయ్య. దాసరిదానేలు .వైరామండలఅధ్యక్షులు శీలంవెంకటనర్సిరెడ్డి .సీనియర్ నాయకులు పాలేటి నరసింహారావు. ఎదునూరిశ్రీను. మూడుముంతలగంగరాజు. తోడేటిలింగరాజు. మల్లురామకృష్ణ. ప్రభుత్వ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేత.



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి7) మండలంలోని పేరేపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎస్సై పుష్పాల రామారావు ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్స్ ను అందజేశారు.కస్తూరి ఫౌండేషన్ సహకారంతో జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న15 మంది విద్యార్థినీ విద్యార్థులకు తెలుగు,మీడియం స్టడీ మెటీరియల్స్ కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఏస్సై మాట్లాడుతూ రానున్న పబ్లిక్ పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు తెలుగు మీడియంలో తయారు చేసిన స్టడీ మెటీరియల్ అందజేశామని,గత సంవత్సరం కూడా మండలంలో అన్ని పాఠశాలలలో విద్యార్థులకు అందజేశామని ఈ సంవత్సరం కూడా కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్ యొక్క సహకారంతో సింగరేణి మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అందరూ కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత పొంది జిపిఎస్ సాధించి పేరేపల్లి పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల హెడ్మాస్టర్,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గృహ జ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



బోనకల్లు సూర్య (మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకంలో భాగంగా 200 విద్యుత్ యూనిట్లు ఉచితంగా పొందేందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఎన్పీడీసీఎల్ ఏఈఈ ఉమామహేశ్వరరావు కోరారు. బుధవారం ఆయన సూర్య మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ విద్యుత్ బిల్లులు తీసేందుకు వచ్చే స్పాట్ బిల్లర్కి మీ యొక్క రేషన్ కార్డు, ఆధార్ కార్డులను విద్యుత్ బిల్లుకు అనుసంధానం చేసుకోవాలని కోరారు. విద్యుత్ బిల్లులకు అనుసంధానం చేసుకోవడం ద్వారా 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు పొందేందుకు అర్హులని అన్నారు. సొంత ఇంటిలో లేకుండా కిరాయి ఇంట్లో నివసించే విద్యుత్ వినియోగదారులు కూడా గృహ జ్యోతి పథకానికి అర్హులేనన్నారు. అట్టి వారు కూడా విధిగా ఆధార్ కార్డు, రేషన్ కార్డు మరియు మొబైల్ నెంబర్ ను ఇంటి సర్వీస్ నెంబర్ కు అనుసంధానం చేయించుకోవాలన్నారు. వినియోగదారులు ఇంటి వద్ద లేనియెడల ఒక పేపర్ మీద ఆధార్ కార్డు నెంబర్, రేషన్ కార్డు నెంబర్, మరియు మొబైల్ నెంబర్ రాసి మీటర్ వద్ద ఉంచగలరని సూచించారు. అర్హులైన విద్యుత్ వినియోగదారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## మకుటంలేని మహా నాయకురాలు తారాదేవికి ఘన సన్మానం

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**



ఫిబ్రవరి 7 రఘునాథ పాలెం మండలం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు బానోతు తారా దేవి గత గ్రామపంచాయతీ ఎన్నికల్లో రాములుతండ, హర్యాతండా, లచ్చిరాం తండా, దోనబండ, పుటాని తండా గ్రామ పంచాయతీలను ఏకగ్రీవం చేసి వారి పరిపాలనకు సహకరించి మకుటం లేని మహిళా నాయకురాలుగా వెలుగొందుతూ వాళ్లకు సహాయ సహకారాలు అందించినందుకు ఆ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ లు మహిళా నాయకురాలిని తారాదేవి ని ఘనంగా సన్మానించారు భవిష్యత్తులో మంచి నాయకురాలు కావాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘానికి సహాయ సహకారాలు అందించాలని మహిళలు కూడా రాజకీయాలను శాసించగలరని వారు చేసిన కృషి మరవలేదని అన్నారు

## కల్లంలో ఆరబోసిన మిర్చి చోరీ...

రూ.1.50 లక్షల విలువైన మిర్చిని దొంగలించిన దుండగులు.





వైరాసూర్యమేజర్ న్యూస్: ఖమ్మం జిల్లా వైరా మండలంలోని విప్పలమడక గ్రామంలో అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు 7 క్వింటాళ్ల మిర్చిని చోరీ చేశారు.విప్పలమడక గ్రామానికి చెందిన రైతు చెరుకూరి కృష్ణారావు తనకున్న నాలుగు ఎకరాల మెట్ట పొలంలో మిర్చి పంటను సాగు చేస్తున్నాడు.గత కొద్ది రోజులుగా మిర్చి కాయలను కూలీలతో రైతు కృష్ణారావు కోపిస్తున్నారు.అయితే అర్ధరాత్రి సమయం లో పొలంలో ఏర్పాటు చేసుకున్న కల్లంలో మిర్చిని కుప్పగా పోసి పట్టాకప్పారు.ఆ కుప్ప లోని సుమారు 7 క్వింటాలు మిర్చిని గుర్తుతెలియని దుండగులు అర్ధరాత్రి అపహరించారు.ఉదయం పొలం కు వెళ్లిన రైతు మిర్చి చోరీ జరిగిన విషయాన్ని గుర్తించారు వైరా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు సుమారు రూ.1.50.లక్షల విలువైన మిర్చి చోరీకి గురైందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుక

రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్ ఫిబ్రవరి 7 ఖమ్మం నగరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి జయంతిని ఖమ్మంలోని బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రమాబాయి చిత్రపటానికి బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ మాల మహానాడు రాష్ట్ర నాయకులు గుంతెటి వీరభద్రం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా లింగాల రవికుమార్ మాట్లాడుతూ రమాబాయి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఎంతో ప్రోత్సహించే వారని అంబేద్కర్ ఉన్నత విద్యను అభ్యసించడంలో మరియు అంబేద్కర్ చేపట్టిన పలు ఉద్యమాలకు రమాబాయి వెన్నుదన్నుగా ఉంటూ కుటుంబ బాధ్యతను మోస్తూ పిల్లలను చూసుకుంటూ అంబేద్కర్ కు సహకరించే వారిని అప్పుడప్పుడు ఆర్థికంగా కూడా తోడ్పాటు అందించే వారని పిల్లలు అనారోగ్యం బారిన పడ్డప్పుడు చనిపోయినప్పుడు అంబేద్కర్ కృంగిపోకుండా దేశం కోసం బడుగు బలహీన వర్గాల కై తను చేస్తున్న పోరాటంలో ముందుకు సాగాలని రమాబాయి అంబేద్కర్ ను ప్రోత్సహించేవారని లింగాల రవికుమార్ అన్నారు ఇంతటి మాతృమూర్తి రమాబాయి అనారోగ్యంతో చనిపోయినప్పుడు అంబేద్కర్ ఎంతో బాధపడుతూ నిరంతరం స్మరించుకునే వారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజయం లో రమాబాయి కృషి మరువలేనిదని రవికుమార్ అన్నారు రమాబాయిని ప్రతి ఒక్క మహిళ ఆదర్శంగా తీసుకొని సమాజ చైతన్యానికి పాటుపడాలని లింగాల పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మైనార్టీ నేత ఎస్.కె అబ్దుల్ రెహమాన్, జర్నలిస్టు మోటపోతుల బాబురావు, పాగ యోనా అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జిల్లా నాయకులు తప్పెట భాస్కర్, కరాటే వేణు, చింతమాల సుందర్రావు, ఎర్ర గంగాధర్, కొప్పుల రామారావు తదితరులు పాల్గొన్నారు



# 33 గ్రామపంచాయతీల్లో పారిశుద్ధ్యం పై గ్రామ సభలు

## ఏడు నుండి 14వ తేదీ వరకు పూర్తి పారిశుద్ధ్య పనులు
## పాల్గొన్న ప్రత్యేక అధికారులు ప్రజాప్రతినిధులు





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పెనుబల్లి మండల పరిధిలోని గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు బుధవారం గ్రామసభలు నిర్వహించారు. కలెక్టర్ (పంచాయతీ విభాగం) ఆదేశాలతో ప్రతి గ్రామంలో 7 వ తేదీ బుధవారం నుండి 14వ తేదీ వరకు జరిగే గ్రామాల్లోని పారిశుధ్య కార్యక్రమాలపై గ్రామ సభలలో చర్చించారు. బుధవారం ఏడవ తేదీ మొదటి రోజున గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యల గుర్తింపుకు పాదయాత్ర చేపట్టారు. అలాగే వరుసగా గురువారం గ్రామాల్లోని మురికి కాలువలు, డ్రైనేజీలు శుభ్ర పరచాలి. శుక్రవారం థాంగ్యూ వ్యాధి దోమల నివారణకు ఫ్రైడే డ్రై డే గా పాటించాలి. శనివారం గ్రామాల్లోని పాడుబడిన బావులు, పనికిరాని బోరుబావులను గుర్తించి పూడ్చివేయాలి. ఆదివారం ఉపయోగములలేని వ్యక్తిగత మరుగుదొడ్లను ఉపయోగించే విధంగా అవగాహన కల్పించాలి. సోమవారం గ్రే వాటర్ నిర్మూలనకు స్టాక్ ఫిట్లను ఏర్పాటు చేయాలి. మంగళవారం ఇళ్లలోని మరుగుదొడ్ల వద్ద రెండవ గుంతను ఏర్పాటు చేయవలెను. ఇట్టి పారిశుద్ధ్య నిర్మూలన అంశాలపై గ్రామ సభల్లోని చర్చించి కచ్చితంగా అమలుపరిచే విధంగా ప్రత్యేక అధికారులకు, కార్యదర్శులకు ఆదేశాలు జారీ అవ్వడంతో గ్రామసభలు నిర్వహించి గ్రామాల్లో జరిగే శానిటైజేషన్ పనులను ఫోటోలు తీసి సంబంధిత అధికారులకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వియం బంజర్ గ్రామపంచాయతీ గ్రామ సభలో ఎంపీడీవో డి శ్రీనివాసులు, ఎంపీటీసీ వంగా ఝాన్సీ నిరంజన్ గౌడ్ పాల్గొని గ్రామంలోని పారిశుద్య పనులు చర్చించారు.

# నిత్యావసర సరుకులు అందజేత





**వైరాసూర్యమేజర్ న్యూస్:ః**

కడుపునిండా తినడానికి సరి అయిన ఆహార పదార్థాలు కూడా లేకుండా "పిల్లలు అనారోగ్యంతో"ఉన్న డబ్బులు ఖర్చుయిపోయి' డబ్బులు లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న గద్వాల రమేష్ కు నిత్యవసర సరుకులు అందజేస్తున్నామని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. మిట్టపల్లి నాగేశ్వరరావు అరుణా మనవడు విజయ్ సౌమ్య కుమారుడు ఉదయ్ కుశల్ పుట్టినరోజు పురస్కరించుకొని నిత్యవసర సరుకులు పంపిణీ చేయడమైనది ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, అబ్బు రమేష్ రమేష్ కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు , చింతోజు నాగేశ్వరరావు, రాయపూడి వెంకటేష్, కట్ల సురేష్, తాడికొండ రాము, మిట్టపల్లి నాగేశ్వరరావు, అరుణ, విజయ్, సౌమ్య, ఉదయ్ భవిత్ తదితరులు పాల్గొనినారు.

# అనేక సమస్యల వలయంలో రఘునాథపాలెం గ్రామం
## వర్షాకాలం వస్తే చెరువుల తలపిస్తున్న రోడ్లు
## డ్రైనేజీల లేక అనేక ఇబ్బందులు



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్** ఫిబ్రవరి 7 రఘునాథపాలెం మండలం, రఘునాథపాలె గ్రామంలో సమస్యల వలయంగా గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో డ్రైనేజీ నిర్మాణం కోసం ఎన్నోసార్లు ప్రజా ప్రతినిధులకు అధికారులకు వర్షాకాలంలో చాలా ఇబ్బందికరంగా గ్రామంలోని డ్రైనేజీల నుండి వచ్చే వర్షపు నీరు ఊరు బయటకు చెరువుకు వెళ్లకుండా ఇక్కడే ఆగి కొద్దిపాటి చెరువును తలపించే విధంగా మురికి నీరు ఆగి చుట్టూ ప్రక్కల ఇండ్ల వారు ప్రాచిన శివాలయం ఉండడంతో ఇక్కడకి వచ్చే భక్తులు ఇబ్బంది పడుతూ ఉన్నారని నూతనంగా బీటీ రోడ్డు ఏర్పాటుకు పనులు నడుస్తున్నాయని ఆరోడ్డు కొంచెం ఎత్తు అవడంతో ఎక్కడ నీరు అక్కడే ఆగుతాయని ఆరోడ్డు కాంట్రాక్టర్ ద్వారానే డ్రైనేజీని కూడా నిర్మాణం చేపిస్తే బాగుంటదని నేనూ అక్కడ ఉన్న శివాలయం అర్చకులు కలవడానికి వెళ్లగా ఎన్నికల ముందు కూడా మీకు తెలియజేశాము మీరే ప్రజా ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెళ్లి డ్రైనేజీ నిర్మాణం చేసే విధంగా సహకరించగలరని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షునిగా మీరే చెయ్యాలి అని మందా బుచ్చిబాబుకు తెలియజేయడం జరిగింది

# బుడిదంపాడు గ్రామంలో పారిశుద్ధ్య వారోత్సవాలు



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

ఫిబ్రవరి 7 రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామ సభలో ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలు సందర్భంగా గ్రామపంచాయతీకి ప్రత్యేక అధికారి ఎంపీఓ.కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 7వ తారీకు నుండి 14 వ తారీకు వరకు ప్రతిరోజు గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు జరుగుతాయి గ్రామంలో సమస్యల పరిష్కారానికి నా వంతు నేను కృషి చేస్తాను గ్రామంలో జరిగే అభివృద్ధి పనులకు గ్రామ ప్రజలు సహకరించాలని ఏమైనా సమస్యలు ఉంటే కార్యదర్శి లేదా నా దృష్టికి తీసుకురావాలని కోరడం జరిగింది నా దృష్టికి వచ్చిన సమస్యలు పై అధికారులకు తెలియజేసి వెంటనే సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, గ్రామస్థాయి అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఒత్తిడి లేకుండా పరీక్షలకు సమాయత్తం కావాలి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 7) మండలంలోని ప్రభుత్వం పాఠశాలలలో 10వ తరగతి విద్యార్థులకు కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు చొరవతో బుధవారం కస్తూరి ఫౌండేషన్ స్టడీ మెటీరియల్‌ను అందజేసింది. కారేపల్లిలోని మోడల్ స్కూల్,కస్తూర్బాగాంధీ విద్యాలయం, గేటుకారేపల్లి ఆశ్రమపాఠశాల, విశ్వనాథపల్లి, పేరుపల్లి హైస్కూల్స్ లోని 250 మంది విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీషు మీడియం స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి,భయానికి లోనుకాకుండా ఏకాగ్రతతో పరీక్షలకు సమాయత్తం కావాలన్నారు. గతేడాది పంపిణి చేసిన స్టడీ మెటిరియల్‌తో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని సంతోషం వ్యక్తం చేశారు. ఒత్తిడి జయించినప్పుడే విజయం సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులకు స్టడీ మెటిరిల్ అందజేసిన కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్తర్,ఎస్వో జీ.ఝాన్సీసౌజన్య,హెచ్ఎంలు వీ.నారాయణ,పద్మావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# భూసేకరణ కోసం గ్రామసభలు.
## హాజరైన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్



ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్: ఏన్కూరు మండలంలోని మూడు రెవెన్యూ గ్రామాల లో బుధవారం రైతులతో రెవెన్యూ అధికారులు గ్రామసభలు నిర్వహించారు. సీతారామ ప్రాజెక్టు అనుబంధ కాలువ క్రింద భూ సేకరణ నిమిత్తం ఏన్కూర్ , టి ఎల్ పేట, నాచారం రెవెన్యూ గ్రామాలలో ఈ గ్రామసభలు జరిగాయి. ఈ సభకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ) ఎం రాజేశ్వరి హాజరయ్యారు. అనుబంధ కాలువల క్రింద భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ రేట్ ప్రకారం, ఎల్ ఏ -2013 చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లించనున్నారు. దీనిపై అధికారులు రైతులతో చర్చించారు. ఈ గ్రామంలో ఏన్కూర్, టిఎల్ పేట, నాచారం గ్రామ పంచాయితీల ప్రత్యేకా ధికారులు వేణుమాధవ్, సిహెచ్ శేషగిరిరావు, జీ.వి. సత్యనారాయణ పాల్గొన్నారు.



# ఎక్సైజ్ సీజ్ చేసిన వాహనాల వేలం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి) మండలంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీజ్ చేసిన వాహనాలను మంగళవారం కారేపల్లి క్రాస్‌రోడ్‌లోని ఎక్సైజ్ కార్యాలయంలో వేలం వేశారు. నాటుసారా,బెల్లం తరలిస్తున్న వాహనాలను కొద్ది నెలల క్రితం ఎక్సైజ్ అధికారులు పట్టుకోని సీజ్ చేశారు. ఆ వాహనాలను ఎక్సైజ్ శాఖ ఏఈఎస్ వేణుగోపాల్,సీఐ జుల్ఫికర్ అహ్మద్,ఎస్సై వసంతలక్ష్మి ఆధ్వర్యంలో 9 వాహనాలను వేలం వేయగా వాటికి రూ.3.31 లక్షల ఆదాయం వచ్చినట్లు సీఐ జుల్ఫికర్ అహ్మద్ తెలిపారు.



# పారిశుద్ధ్యం, ప్లాస్టిక్ నిషేధం లో ప్రజలు భాగస్వామ్యం కావాలి

**-ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో.ఎంపీపీ సుజాత**







**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా మొండికుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక పారిశుద్ధ్య అవగాహన సదస్సును ప్రత్యేక అధికారి తహసిల్దార్ స్వర్ణకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా ఎంపీపీ ముత్తినేని సుజాత పాల్గొని ప్రసంగించారు. పారిశుద్ధ్య లో భాగంగా పంచాయతీ పరిధిలో ప్రజలు స్వచ్ఛందంగా డ్రైనేజీలు, అంతర్గత రోడ్లకు ఇరువైపులా ఉన్నటువంటి చెత్తాచెదారని తొలగించడం తోపాటు గ్రామంలో ఉన్నటువంటి మురికి గుంటలను నివారించడం పలు కార్యక్రమాలు నిర్వహణ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్లాస్టిక్ నిషేధం, యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా భాగస్వాములు కావాలన్నారు. ప్లాస్టిక్ ని పూర్తిగా నిషేధించాలంటే ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ప్లాస్టిక్ ఉపయోగించడం వల్ల పర్యావరణానికి జరిగే నష్టాన్ని తెలుసుకోవాలన్నారు. ప్లాస్టిక్ ఉపయోగించడం వల్ల మానవ మనుగడకే పెను ప్రమాదం వాటిల్లుతుందన్నారు. అదేవిధంగా యువత ఎక్కువ శాతం మత్తు పదార్థాలు గంజాయి, కో కైన్, మద్యం,



చూదం, చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మన వంతు బాధ్యతగా తల్లిదండ్రులు వారి పట్ల శ్రద్ధ వహించాలని ఆమె అన్నారు. ఈ విషయాన్ని యువత విద్యావంతులు ప్రతి ఒక్కరు పరిసరాలలో ఉన్నటువంటి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు.

**-ప్రజా సమస్యలను స్వీకరిస్తాం అధికారుల దృష్టికి తీసుకు వెళ్తాం -తాసిల్దార్ స్వర్ణలత.**

మొండికుంట పంచాయతీ పాలన అధికారిగా హాజరైనటువంటి ఎమ్మార్వో స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు పలు సమస్యలను బెల్ట్ షాపులు నివారణ, ఇంకుడు గుంటలు నిర్మాణంలో అవకతవకలు జరిగాయని, వారి దృష్టికి తీసుకురాగా, వాటన్నిటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రధానసమస్య మొండికుంటలో ప్రధాన రహదారి ఇరువైపులా గల సైడ్ డ్రైనేజీల నిర్మాణం ఆగిపోవడంతో మురికి నీటితో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలియజేయడంతో గ్రామంలో ఉన్నటువంటి సమస్యల వద్దకు పాదయాత్రతో చేరుకొని పరిశీలించారు. అనంతరం కాంటాక్ట్ తో మాట్లాడి త్వరలోనే పని పూర్త చేసేలా చర్యలు తీసుకుంటామనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కమటం నరేష్, ఆర్ ఐ నాగమణి,హెల్త్ సిబ్బంది, మాజీ సర్పంచ్లు మర్రి మల్లారెడ్డి, కమటం వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు. కొండ బత్తుల ఉపేందర్, గుత్తికొండ పాములు, యువజన సంఘంనాయకులు పర్వత నరేష్, సురక్కంటి ప్రభాకర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, కొప్పుల శ్రీనివాసరెడ్డి, కొల్లు ఉప్పలపులసాని రాంరెడ్డి, వల్లపు వసంతరావు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రారంభం..

**-యువతీ, యువకులు, మహిళలు గ్రామస్తులు భాగస్వాములు అవ్వాలి..**







అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలనే తెలంగాణ ప్రభుత్వం భావించి ప్రతి పల్లెను పారిశుభ్రంగా మార్చాలని లక్ష్యంతో బుధవారం నుండి ఈనెల 14 వ తేదీ వరకు ప్రత్యేక పారిశుద్ధ్యం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న పది పంచాయతీ కార్యాలయాల్లో బుధవారం ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల కార్యచరణ గురించి ప్రజలకు వివరించి గ్రామాల్లో ర్యాలీ చేసి సమస్యలు గుర్తించారు. ఈ సందర్భంగా పంచాయతీ ప్రత్యేక అధికారులు మాట్లాడుతూ ఈ వారం రోజులు గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్లను శుభ్రం చేసి డ్రైనేజీలో పూడిక తీయచ్చుట, మురుగనీరు నిలవలుంచకుండా చర్యలు తీసుకోవడం, వీధుల్లో రోడ్లపై గుంతలు పూర్చడం, ప్రభుత్వ కార్యాలయాలు, రద్దీ ప్రదేశాలను శుభ్రం చేయుట, శిథిలావస్థలో ఉన్న ఇల్లు, భవనాలను కూల్చుట, దోమల నివారణ చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ ప్రత్యేక పారిశుద్ధ్యం కార్యక్రమంలో గ్రామంలోని యువతీ– యువకులు, మహిళలు, గ్రామస్తులు, స్వచ్ఛంద సంస్థలు స్వచ్ఛందంగా భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, అంగన్వాడి సూపర్వైజర్లు, సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది, వైద్య సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శ్రీమంతాలు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– అన్నపురెడ్డిపల్లి తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు శ్రీమంతావేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న స్టెల్లాకి ఐసిడిఎస్ సిబ్బంది శ్రీమంత వేడుకను జరిపించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది ఆమెకు నూతన వస్త్రాలు, గాజులు, పూలు, పళ్ళు, స్వీట్స్, తాంబూలంతో వడి నింపి వేడుకను ఘనంగా నిర్వహించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ డీ జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీవో డి అన్నపూర్ణ, ఎంపీఓ సబ్నా, అంగన్వాడి సూపర్వైజర్ గంగాజలం, కార్యాలయలమహిళ సిబ్బంది, అంగన్వడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయండి



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) – ఈనెల 16న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం బూర్గంపాడు లోని మార్కెట్ యార్డులో సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని లౌకిక వాదాన్ని తారుమారు చేస్తూ హిందూ రాజ్యస్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ తన ఏజెండాను ముందుకు తీసుకొస్తుందన్నారు. నిరుద్యోగం ధరల పెరుగుదల పేదరికం ఆకలి మొదలైన కీలక అంశాలను ప్రజల దృష్టి పక్కదారి మరలిచడానికి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని మతతత్వ శక్తులు రామాలయం ప్రారంభోత్సవం అక్షంతల పంపిణీ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఒక మత వారు జరుపుకునే కార్యక్రమంగా కాకుండా ఇతరుల మనోభావాలను దెబ్బతీస్తున్నది రాజ్యాంగానికి లౌకిక విలువలకు తిలోదకాలిస్తు ప్రభుత్వం కార్యక్రమంగా మోడీ భజనగా మార్చి వేశారని విమర్శించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే ఇలాంటి స్వార్థపూరిత ప్రయోజనాలను ప్రజల తెలుసుకొని మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు జక్కుల రాంబాబు ఇర్పా సతీష్ హమాలి కార్మిక సంఘం నాయకులు మంద నాగరాజు, కేసుపాక రమేష్ ,అలవాల కోటేశ్వరావు, మంద సంపత్, పుల్లయ్య, నందిపాటి రాములు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ భారత్ బందును కోరుతూ ట్రాక్టర్ లతో ప్రదర్శన





గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను నిరసిస్తూ ఈనెల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ నిర్వహించాలని ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో శెట్టిపల్లి గ్రామంలో బుధవారం ట్రాక్టర్లతో ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరు మధు, ఏఐకేఎంఎస్ నాయకులు నరేష్, సారన్న ,మల్లేశులు పాల్గొని మాట్లాడారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయింది అయినా రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను మోడీ పరిష్కరించలేదన్నారు. కార్పొరేటు మతతత్వ విధానాలను అనుసరిస్తూ సామ్రాజ్యవాదం కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుగుణంగా వ్యవహరిస్తుందని రైతులు పండించిన పంటకు ఎంఎస్పి ఇస్తామన్న హామీని తుంగలో తొక్కిందని , నిరుద్యోగం ధరల పెరుగుదల పేదరికం ఆకలి మొదలైన కీలక అంశాలను పరిష్కరించకుండా దీని నుంచి తప్పించడానికి ప్రజలను పక్క దారి పట్టించే వైఖరిని చేపట్టిందని ఇందులో భాగమే రామ మందిరం అని అన్నారు. 2024 పార్లమెంట్ ఎన్నికలలో ప్రజా వ్యతిరేక బిజెపి ప్రభుత్వాన్ని ఓడించేందుకు ప్రజల సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ నెల 16న జరిగే భారత్ బంద్ లో రైతులు వ్యవసాయ కార్మికులు లక్షలాదిగా పాల్గొనాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణానికి పెనుప్రమధంగా అటవీ అభివృద్ధి సంస్థ



ములకలపల్లి,సూర్య (మేజర్న్యూస్)– పర్యావరణ సమతుల్యతకు పెను ప్రమాదంగా తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ (టీఎస్ఎఫ్డీసీ) మారిందని ఆదివాసీ హక్కులు సంస్కృతి సాంప్రదాయ, వనరుల పరిరక్షణ సమితి (ఆదివాసీ జీవన విధానం)నాయకులు సోయం బాబూరావు(చిన్నారి) ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన ఆ సంగం సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో సుమారు 8వేల ఎకరాల అటవీ భూములను ఎఫ్డీసీ లీజుకు తీసుకుందని చెప్పారు అసంబద్ధ లీజు తో గత 48 సంవత్సరాలుగా ఈ భూములను అటవీ అభివృద్ధి సంస్థ రూ.8 లీజు చెల్లిస్తూ కార్పొరేట్ వ్యవసాయం చేస్తుందన్నారు. కేవలం జమాయిల్ తోటలు పెంచి పర్యావరణ సమతుల్యతకు పెను ప్రమాదంగా మారిన ఎఫ్ డీ సీ ని రద్దు చేసి ఆ భూములను ఆదివాసీ లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి కుంజా కృష్ణ, ఆదివాసీ నాయకులు కారం వెంకటేష్, మాడవి రాంబాబు, తాటి రవి, ఈసం విజయరావు పాల్గొన్నారు.

# 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం

## -సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.





కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) - ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలలో మరో గ్యారెంటీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు స్వాగతించారు.ఈ మేరకు కొత్తగూడెం సూపర్ బజార్ సెంటర్లో గల జాతిపిత మహాత్మా గాంధీ, స్వర్గీయ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ విగ్రహాలకు పూలమాలవేసి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా 6 గ్యారంటీ పథకాలలో రెండు పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసిందన్నారు. తాజాగా మరో రెండు పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి గృహలక్ష్మి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. మిగిలిన గ్యారంటీలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా 100 రోజులలో తెలంగాణ రాష్ట్రంలో మిగిలిన పథకాలను కూడా అమలు చేసి తీరుతామన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఎన్ని ఆటంకాలు సృష్టించిన, ఎన్ని అవరోధాలు కల్పించిన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పథకలను అమలు చేసి చూపిస్తామని కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే మడమతిప్పదని, మాట తప్పదు అన్న విధంగా ఉంటుందన్నారు. టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వపాలనా గత10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా తయారు చేసిందని, ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా తయారుచేసి ఈ పరిస్థితికి తీసుకొచ్చిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికి, బిఆర్ఎస్ పార్టీకి దక్కుతుందన్నారు. గతంలో స్వర్గీయ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ పాలనలో ఏవిధంగా అయితే తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుసంపన్నంగా జీవించారో అదే వరవడిని నేడు ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా తయారు చేసి చూపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము చౌదరి, ఆళ్ల మురళి, డాక్టర్ శంకర్ నాయక్, నాగ సీతారాములు, దేవి ప్రసన్న, సుందర్లాల్ కోరి, భూదాస్ కనకరాజ్, గౌస్, ఆయుబ్ ఖాన్, భూపతి అశోక్, రవి పల్లపు సాగర్, పల్లపు విజయ్, అల్లూరి సంపత్ వాసిరెడ్డి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి సాంస్కృతి సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



గుండాల, సూర్య (మేజర్న్యూస్)- ఈనెల 13న ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో మేడారంలో జరిగే ఆదివాసి సాంస్కృతి సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివాసి సాంస్కృతి సమ్మేళనం విజయవంతం కోరుతూ మండల కేంద్రంలోని జవ్వాజీ లక్ష్మీనారాయణ విగ్రహం వద్ద బుధవారం కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 13న మేడారం ప్రాంగణంలో ఆదివాసి సంస్కృతి సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాజులకు వ్యతిరేకంగా భూస్వాములకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆదివాసి మునగడ కోసం అనేక పోరాటాలు చేసి ప్రాణాలర్పించిన వారి త్యాగాలకు వారి పోరాటాలను కొని ఆడుతూ ఆదివాసులు అన్ని రాష్ట్రాలలో సంస్కృతి సంప్రదాయాలను ఆదివాసి పెద్దలను స్మరించుకుంటూ దేవతలుగా కొలుస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా కాకతీయులతో పోరాడి రాజ్యాన్ని కాపాడుకొనుటకు ప్రాణాలర్పించిన సమ్మక్క సారమ్మను దేవతలుగా కొలుస్తూ ఆదివాసులు ఈ జాతరను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమ్మేళనంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పూణెం శ్రీను, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రయ్య, జిల్లా కార్యదర్శి మోకాళ్ళ కన్నయ్య, జిల్లా నాయకులు సాంబ య్య, జిల్లా సభ్యులు కిషన్ రావు, మండల అధ్యక్షులు గోవింద నరసింహారావు, ప్రధాన కార్యదర్శి చింత వెంకటేశ్వర్లు, మాడే సంతోష్, కల్తీ పాపయ్య, కిరణ్, కృష్ణ, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య అధికారికి సమ్మె నోటీస్ అందజేసిన సిఐటియు



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న దేశవ్యాప్త సమ్మె ,గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని సిపిఎం నేత అబ్దుల్ నబి పిలుపునిచ్చారు. బుధవారం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ దినేష్ కు సమ్మె నోటీసు అందజేసినట్లు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాల ఒలంపిస్తుందని, 29 చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్లుగా విభజించిందని ,రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చిందన్నారు. వ్యవసాయ కూలీలు ఉపాధి కూలీలకు బడ్జెట్లో నిధులు అరకొర కేటాయింపులు చేసి నిర్వీర్యం చేసిందని ,అధిక ధరలను అదుపు చేయలేకపోతుందని ,అధానీలకు అంబానీలకు కొమ్ముగాస్తు కార్మిక వ్యతిరేక విధానాల అవలంభిస్తున్న బిజెపి పార్టీని రాబోయే ఎన్నికల్లో ఇంటికి పంపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కడుదుల వీరన్న,ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు మజహరి, జీ చైతన్య,బీ అరుణ, టీ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ గోళ్ళ భూపతిరావును ఘనంగా సన్మానించిన కళాభారతి సభ్యులు

భద్రాచలం, సూర్య (మేజర్న్యూస్)- పర్వవరణ ప్రేమికులు డాక్టర్ గోళ్ళ భూపతిరావును బుధవారం భద్రాద్రి కళాభారతి భద్రాచలం వారి ఆధ్వర్యంలో ప్రుభుత్వ జూనియర్ కాలేజి అవరణలో నిర్వహిస్తున్న 22వ కళాభారతి నాటకోత్సవ సంబరాలలో ప్రముఖ పర్యా వరణ ప్రేమిఖులు డాక్టర్ గోళ్ల భూపతి రావు ను ఘనంగా సన్మానించారు. గ్రీన్ భద్రాద్రిలో చేస్తున్న సేవలు, సాధించిన అవార్డ్సుకు వీరిని అభినందించి డాక్టర్ గోళ్ల భూపతి రావు మంజుల రాని దంపతులను కళాభారతి గౌరవ అధ్యక్షులు తాళ్లూరి పంచాక్షరయ్య, అధ్యక్షులు పాకాల దుర్గ ప్రసాద్ ఉపాధ్యాక్షులు టి.సిద్ధులు దుస్సాలవుతో సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ నారాయణ, వంశీ, రాము, రమణరావు, శ్రీనివాస్, వెంకట రెడ్డి, అజీం, నాగేశ్వర రావు, నారసింహరావు, రమేష్ రామరాజు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పనిచేయాలి

## -బీజేపీ జిల్లా అధ్యక్షులు కే వి రంగాకిరణ్



కొత్తగూడెంటౌన్, సూర్య (మేజర్న్యూస్)- రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన నూతన జిల్లా పదాధికారుల మొదటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ అనుకూల పవనాలు విస్తున్నాయని, దేశవ్యాప్తంగా బిజెపి ఈసారి 400 పార్లమెంటు స్థానాల మార్కును దాటబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఖమ్మం, మహబూబాబాద్, పార్లమెంట్ నియోజకవర్గాలను ఈసారి బీజేపీ గెలవబోతుందన్నారు.పార్టీ శ్రేణులు అందరూ గావ్ ఛలో అభియాన్ కార్యక్రమంలో పాల్గొని పార్టీ నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలని దృష్టిలో ఉంచుకొని భారత్ రైస్ పేరుతో 1కెజి రూ 29 లకే బియ్యం అందిస్తున్న భారత ప్రభుత్వానికి జిల్లా ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామ రాజు, మహబూబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీనివాసరావు, తాటిపాముల ఐలయ్య, మడివి రవి, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ రామచందర్ నాయక్, బిజ్జం శ్రీనివాస్ రెడ్డి, పసుమర్తి సతీష్, జిల్లా కార్యదర్శులు ముత్యాల వెంకటేశ్వర్లు , జిల్లా అధికార ప్రతినిదులు పోనిశెట్టి వెంకటేశ్వర్లు, దోమల మహేష్, , స్టేట్ కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మా, కొలికపోగు ముసలయ్య, వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు బొడా సురేందర్ నాయక్, చిర్రా సరస్వతి, సలీం, అసెంబ్లీ కన్వీనర్లు, బలగాని గోపి కృష్ణ, భిక్షపతి, నరేంద్రబాబు, బాలరాజు,తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో వ్యక్తికి కఠిన కారగార శిక్ష



కొత్తగూడెం,సూర్య (మేజర్న్యూస్)- - పోక్సో కేసులో వ్యక్తికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి (స్పెషల్ జడ్జి పోక్సో )ఎమ్. శ్యామ్ శ్రీ బుధవారం తీర్పు చెప్పారు. ములకలపల్లి మండలము నరసాపురం గ్రామంనకు చెందిన యువతి 2021 అక్టోబర్ 12 న మైనరు కూతురు తన ఇంటి ప్రక్కన ఖాళీ స్థలంలో ఆడుకుంటుండగా అదే గ్రామానికి చెందిన మేడబోయిన సత్యనారాయణ అలియాస్ సత్యం బాబు మైనర్ బాలికకు చాక్లెట్ ఇస్తానని మాయమాటలు చెప్పి, ఇంటికి తీసుకొని వెళ్లి అసభ్యంగా ప్రవర్తించుటకు ప్రయత్నం చేయడం జరిగింది. మైనర్ తల్లి ములకలపల్లి పి.ఎస్.లో తెల్లవారి పిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ బి.సురేష్ కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు అనంతరం కోర్టు లో చార్జ్ షీట్ దాఖాలు చేశారు. కోర్ట్ లో తొమ్మిది మంది సాక్షులను విచారించారు. సత్యం బాబు పై నేరం రుజువు కాగా, సత్యం బాబుకు ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ10వేలు జరిమాన వీదిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రావి విజయకుమార్ నిర్వహించారు. కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎమ్. హరిగోపాల్,కోర్టు డ్యూటీ ఆఫీసర్( కోర్టుపిసి) ఎమ్. బిక్కులాల్ లు సహకరించారు.

# గ్రామ పంచాయితీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలి

## -ఈ నెల 7నుండి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక



కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)- గ్రామ పంచాయితీల పరిధిలోని అన్ని పాఠశాలలు, అంగన్ వాడి కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. పల్లెలు అభివృద్ధికి ప్రభుత్వం ఈ నెల 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టినట్లు చెప్పారు. ఈ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో బాగంగా ఫిబ్రవరి 8వ తేదీన యువత, మహిళలు, గ్రామ ప్రజలు, ప్రముఖులు, అధికారులతో శ్రమదానం నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు తడి,పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన కల్పించాలని చెప్పారు.రహదారులపై ఉన్న గుంతలను పూడ్చివేయాలని చెప్పారు. రహదారులపై చెత్తకుప్పలు, మట్టి దిబ్బలను తొలగించి పరిశుభ్రం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# క్రీడాకారుడు గాలి రామ్మోహన్ రావును అభినందించిన ఎస్పీ రోహిత్ రాజు



భద్రాచలం, సూర్య (మేజర్న్యూస్)- డిసెంబర్ ముంబాయి నగరంలో జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన గాలి రామ్మోహన్ రావు అనే క్రీడాకారుడు బంగారు పథకం సాధించిన సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు.గతంలో జరిగిన నాలుగు జాతీయ స్థాయి పోటీలలో కూడా ఈ రామ్మోహన్ రావు బంగారు పథకాలు గెలుచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ పోటీలలో కూడా రానించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు.

# ఈనెల 16న జరిగే పారిశ్రామిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయండి



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- ఈనెల 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల పారిశ్రామిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాని ఐఎఫ్టియు జిల్లా నాయకులు యాసారపు వెంకన్న, ఎ ఐ కె ఎం ఎస్ మండల నాయకులు గడ్డం లాలయ్య, ఈసం మంగన్న లు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో కార్యక్రమ విజయవంతం కోరుతూ గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పదేళ్ల కాలంలో దేశ సంపదను, వనరులను ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని ,అంబానీలకు అమ్మేస్తున్నారని విమర్శించారు. మూడో దఫా అధికారంలోకి రావడానికి అయోధ్యలో రాముడి ప్రాణ ప్రతిష్ట , అక్షింతలు పంపిణీ పేరుతో ప్రజల ను పక్కదారి పట్టించడానికి తీవ్ర ప్రయత్నం చేసిందని, ఈ పదేళ్ల కాలంలో మోడీ దుష్టపాలనను గుర్తించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా అధిక ధరలు నియంత్రించలేకపోవడం, పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యవసర సరుకుల ధరలు పెరగడం, నిరుద్యోగం పెరగడం, ఆకలి చావులు, పేదరికం పెరగడం, కరోనా లాక్డౌన్ కాలంలో పేదలను అదుకోకుండ మోడీ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో దేశ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని దుయ్యబట్టారు. కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను కంపెనీల యాజమాన్యాల అనుకూలంగా తేవడం, వ్యవసాయ రంగంలో కార్పొరేటర్ శక్తులకు అనుమతి ఇవ్వడానికి మూడు రైతు చట్టాలను రూపొందించడం, ఈ దేశ ప్రజలకు పెద్ద ప్రమాదకరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ, రైతు మద్దతు ధర చట్టాలలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో కనీస వేతనాలు అమలు కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థితి దేశంలో నెలకొందని అన్నారు. పదేళ్ల కాలంలో మోడీ ప్రభుత్వం దేశాన్ని లూటీ చేసిందని దీనికి వ్యతిరేకంగా రైతులు, కార్మికులు కలిసి పారిశ్రామిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ నిర్వహిస్తున్నట్లు దీనిలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ.ఎఫ్.టీ. యూ నాయకులు విజయరాజు,చింత నర్సన్న, కొండ్రు లక్ష్మి నారాయణ,చీమల సమ్మయ్య, పాయం రమేష్,గడ్డం రమేష్,మొకల వెంకటేష్,కొప్పుల రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16 జరిగే దేశ వ్యాప్తంగా జయప్రదం చేయండి.

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాల పిలుపుమేరకు ఫిబ్రవరి ఈనెల 16వ తేదీన గ్రామీణ బంద్. కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం,సిపిఐ ,ఎంఎల్ పార్టీల ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం టేకులపల్లి లో రైతు కూలి సంఘం జిల్లా నాయకులు భూక్య హర్జియా నాయక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ కే యం టేకులపల్లి మండల కన్వీనర్ బానోతు ఉక్ల నాయక్. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు రామచందర్. సిపిఐ ఎంఎల్ పార్టీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు, ప్రజాపంతా మండల కార్యదర్శి ధర్మపురి వీర బ్రహ్మాచారి, సిపిఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావు మాట్లాడారు. ఈనెల ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్, కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా భారత్ బంద్ ను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం, కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీలు పిలుపునిచ్చాయి. డిమాండ్స్ స్వామి నాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతుల పెట్టిన పెట్టుబడికి 50% కలిపి మద్దతు ధర గ్యారెంటీ చేసే చట్టం చేయాలని,పేద మధ్యతరగతి రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలని, 60 ఏళ్ల పైబడిన అందరికీ పెన్షన్ ఇవ్వాలని,నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు 2022 ను ఉపసరించాలని, అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల కనీస వేతనం రూ 26 వేలు, పెన్షన్ రూ 10వేలు అందరికీ ఇవ్వాలన్నారు. అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించి పని రోజులను 200 కు పెంచాలని, రోజుకు రూ 800 లు కనీస వేతనం ఇవ్వాలని,పెండింగ్లో ఉన్న అన్ని వేతనాల చెల్లించాలని, జాతీయ పట్టణ ఉపాధి హామీ చట్టం చేయాలని ,ధరల పెరుగుదలను అమలు చేయాలనీతదితర డిమాండ్లపై ఈనెల ఫిబ్రవరి 16 న బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయిత శ్రీరాములు. నరసింహారావు ,రామచందర్ ,సమ్మయ్య, ఎర్రయ్య, రాములక్క తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి జన్మదిన వేడుకలు



టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్)-మండలంలోని రాంపురం పంచాయతీ హరిజనవాడలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి రామాబాయ్ జన్మదిన వేడుకలు మహాజన సోషలిస్టు పార్టీ , మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్పి జిల్లా నాయకులు నల్లగట్ల వెంకన్న మాట్లాడారు. రమాబాయి చేసిన సేవలను గుర్తించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, పుల్లయ్య, సుధాకర్, విజయ్ సాగర్, శంకర్, ప్రసాదరావు, ఫ్రాన్సిస్, ఉపేందర్, జ్యోతి, అనసూర్య, మానస, కళావతి, కోటేశ్వరి, లలిత, దేవకర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పారిశుద్ధ వారోత్సవాల పై గ్రామ సభలు..



చుంచుపల్లి,సూర్య,(మేజర్ న్యూస్)- మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో కార్యదర్శి, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారుల వారి నేతృత్వంలో, మండల పంచాయతీ అధికారి గుంటి సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం3 ఇంక్లైన్ రుద్రంపూర్ గౌతంపూర్ గ్రామపంచాయతీలలో మహిళలు గ్రామస్తులు, స్థానికులతో గ్రామసభలు ప్రారంభించారు. పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క, పౌర మున్సిపల్ సెక్రెటరీ సందీప్ సుల్తాన్య ,భద్రాద్రి జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా లోకల్ బాడీస్ జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు పంచాయతీలలో ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు గ్రామ సభలో ప్రారంభించినట్లు తెలిపారు. సర్పంచుల పదవీకాలం ముగిసినందున ప్రత్యేక అధికారుల పాలన అమల్లోకి వచ్చిందన్న విషయాన్ని తెలియజేయడం జరిగినది. ఈ 9 రోజులు జరగబోవు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం - స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ లోని రోజువారి పనులు షెడ్యూల్ ప్రకారం ఏ రోజు ఏ కార్యక్రమాలు జరుగును అన్న విషయాన్ని తెలియజేసారు. గ్రామపంచాయతీలో ఉన్న సమస్యల గురించి తెలుసుకోవడం జరిగినది. అదేవిధంగా నడక ద్వారా గ్రామ ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి మండల పంచాయతీ అధికారి గుంటి సత్యనారాయణ, గ్రామస్తులు, మహిళలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, ఎంపీపీ, వైస్ ఎంపీపీ , పాల్గొన్నారు.

## సమన్వయంతో ప్రజా సమస్యలను పరిష్కరించాలి- ఎమ్మెల్యే కోరం





టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్) - మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో అధికారులు సమన్వయంతో ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య సూచించారు. బుధవారం టేకులపల్లి గ్రామపంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా జరిగిన గ్రామసభ లో ఆయన మాట్లాడారు.గ్రామస్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులను, గ్రామ ప్రజలతో సమన్వయం చేసుకొని ప్రజా సమస్యలను పరిష్కరించాలని,అన్ని విధులలో పారిశుద్ధ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలని, అధికారులు ఎవరు అలసత్వం చేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి టేకులపల్లి మండల ఎంపీడీవో కోట. వీరబాబు, టేకులపల్లి మండల పరిషత్ వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్ ,టేకులపల్లి ఎంపీటీసీ జాలాది అప్పారావు, మాజీ సర్పంచ్ బోడ సరిత. పాలకవర్గ సభ్యులు మాజీ కట్టుకోజ్వల సురేష్, నోముల భానుచందర్, వెళ్ళదండి సత్యనారాయణ, గుడి మోహన్ రావు, గుడి కృష్ణార్జున రావు , ఇస్లావత్ రెడ్డినాయక్, బానోత్ ఉక్ల నాయక్, భూక్య లాలునాయక్, కల్తీ వెంకటేశ్వర్లు, గుండా నరసింహారావు, భానోత్ రామచంద్రనాయక్, అయిత శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో నేడు స్కూళ్లు, కాలేజీలకు సెలవు..

టేకులపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- నేడు తెలంగాణలో స్కూళ్లు, కాలేజీలకు సెలవులు. వీరితో పాటు ఉద్యోగులకు కూడా సెలవులను ప్రకటించింది తెలంగాణ ప్రభుత్వం. ఫిబ్రవరి 8న తెలంగాణ ప్రభుత్వం పబ్లిక్ హాలిడేగా ప్రకటించింది. నేడు షబ్-ఎ-మెరాజ్ పండుగ. ఇది ముస్లింలు జరుపుకునే పండుగ. ఈ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం పబ్లిక్ హాలిడేగా ప్రకటించింది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఇక, తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన సెలవుల క్యాలెండర్లో ఫిబ్రవరి 8వ తేదీని షబ్-ఎ-మెరాజ్కు ఆప్షనల్ హాలిడేగా ప్రకటించడం జరిగింది. అయితే, ఈ ఫిబ్రవరి 8న సాధారణ సెలవుగా కాకుండా ఆప్షనల్ హాలిడేగా పేర్కొంది. ఇక, తాజాగా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఫిబ్రవరి 8న సాధారణ సెలవుగా మార్చి పబ్లిక్ హాలిడేగా ప్రకటించింది. దీంతో విద్యార్థులకు, ఉద్యోగులకు సెలవు ప్రకటించింది. ఫిబ్రవరి 8 అంటే రేపు షబ్-ఎ-మెరాజ్ పండుగ. ఈ పండుగ రోజును ముస్లింలు ఎంతో పవిత్రమైన రోజుగా భావిస్తారు. ఆ రోజు మసీదులను దీపాలతో ఎంతో అందంగా ముస్తాబు చేస్తారు.

## 15 ఫిబ్రవరి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి



టేకులపల్లి,సూర్య (మేజర్న్యూస్) - తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, ఆర్థిక ఇంధన శాఖ మంత్రివర్యులుమల్లు భట్టి విక్రమార్క ను వైరా నియోజకవర్గ పరిధిలోని స్నానాల లక్ష్మీపురంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి, ఫిబ్రవరి 15 నాడు అధికారికంగా సెలవుదినంగా ప్రకటించాలని వినత పత్రం అందజేసినట్లు బుధవారం తెలిపారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జన్మదిన వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించుటకు ప్రభుత్వం రూ10 కోట్లను వెంటనే మంజూరుచేయాలని, తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో బంజారాలను గౌరవించి మంత్రి పదవి వెంటనే కేటాయించాలని,గిరిజన చట్టాలు అమలుకై ప్రత్యేక ఎస్టి కమిషన్ వెంటనే ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ గిరిజన గ్రామ పంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలని , తండా అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేసి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ఉపముఖ్యమంత్రి వర్యులను కోరినట్లు తెలిపారు. వినతి పత్రంలో పొందుపరిచిన డిమాండ్లపై త్వరలోనే దృష్టి సారించి, రాష్ట్ర క్యాబినెట్లో చర్చిస్తామని, అతి త్వరలోనే ఈ రాష్ట్రంలో బంజారా సోదర సోదరీమణులకు ఒక శుభవార్త వినిపిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ సురేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ రాథోడ్, నాయకులు బానోత్ నాగరాజు నాయక్, ధరావత్ కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో పర్యటించిన బిజెపి మాజీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు గీత మూర్తి



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలంలో బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తి బుధవారం పర్యటించారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పల్లెకు పోదాం - గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షురాలు గీతా మూర్తి ఉదయం భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న తర్వాత సీనియర్ నాయకులైన మారెమల్ల సుబ్బారావు నివాసమునకు వెళ్లి వారిని శాలువాతో సత్కరించి, వారి యోగక్షేమాల సమాచారం అడిగి తెలుసుకున్నారు.అనంతరం మరో సీనియర్ నాయకులు బత్తుల గోపాల్ రావు నివాసానికి వెళ్లి వారి ఆరోగ్య సమస్యల గురించి వారి కుటుంబ సభ్యులతో అడిగి తెలుసుకున్నారు.అలాగే మదర్ థెరీసా డిగ్రీ కాలేజీలో విద్యార్థులతో దేశ భవిష్యత్తు గురించి, ఓటు ప్రాముఖ్యత గురించి ఒక గంట పాటు చర్చించడం జరిగినది.ఈ నేపథ్యంలో ,దళితవాడలో బిజెపి స్థానిక నాయకులతో కలిసి పర్యటించి వారి సమస్యలను తెలుసుకొని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ క్రమంలో అభయాంజనేయ స్వామి గుడి దగ్గర ఉన్న గోదావరి మాత మరియు భద్రుడి విగ్రహాలను శుద్ధి చేసి ఆ ప్రాంతంలో స్వచ్ఛభారత్ నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మారావు, మండల అధ్యక్షులు మునిశెట్టి రామ్మోహన్ రావు, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మొక్కెర కోటేశ్వరి, మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్, చెల్లుబోయిన వెంకన్న, సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు, నిడదవోలు నాగబాబు, పీసీ కేశవ్, మండల ఉపాధ్యక్షులు సూరత్ సుదర్శన్, అల్లాడి వెంకటసుబ్బయ్య, గడ్డం శ్రీహరి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, యువ మోర్చా జిల్లా నాయకులు మునిశెట్టి నిఖిల్, యువమోర్చా మండల అధ్యక్షులు అన్నం హరీష్, మండల కార్యదర్శులు కనసాని శ్రీనివాస్, దురుసోజు పాండురంగ చారి, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు సమీరా, ఓం సాయి, ఏబీవీపీ నగర కార్యదర్శి అన్నం సాయి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కఓసిలో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ నిర్వహణ



టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్) కోయగూడెం ఓపెన్ కాస్ట్‌లో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ అనేకార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ప్రాజెక్టు అధికారి ప్రహల్లాద జనరల్ మేనేజర్ ఆనంద్ లు మాట్లాడారు. ఇల్లందు ఏరియా లోని ఉద్యోగులందరికీ సింగరేణి సంస్థ యొక్క ఉత్పత్తి ,ఉత్పాదకత, సింగరేణిలో వాడుకలో ఉన్న మిషనరీ పనితీరు, ఉత్పత్తి వ్యయం, ఇల్లందు ఏరియా లో కంపెనీ భవిష్యత్తు, ప్రణాళికలు, కార్మికులకు సంస్థ అందించిన సంక్షేమ కార్యక్రమాలు, వచ్చే ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి కార్యచరణ ప్రణాళిక రూపొందించడం పై మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ తెలిపారన్నారు. యంత్రాల పని గంటలు పెంచాలని, సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయకుండా నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి అందించాలని, ఎటువంటి ప్రమాదాలు లేకుండా సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని తెలిపారు. తదుపరి ఉద్యోగుల నుండి ఈ కార్యక్రమానికి సంభందించిన సలహాలుసూచనలుతీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు.జి.యం మల్లారపు మల్లయ్య, ఏ.జి.ఎం(ఐ.డి) యం.గిరిధరరావు, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, డి.జి.ఎం (పర్సనల్) జీవీ మోహన్ రావు, ఫైనాన్స్ మేనేజర్ మధు బాబు, గని మేనేజర్ రాజు, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్యసంఘం ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## దేశంలోని విప్లవకారులు ఏకమవ్వాలి

**-ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య**

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- నేడు భారతదేశంలో ఫాసిస్ట్ ప్రమాదం పెరుగుతోందని ఈ తరుణంలో విప్లవకారులంతా ఐక్యమై పోరాడాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పిలుపునిచ్చారు. బుధవారం గుండాల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఆరు నెలలుగా దేశంలోని మూడు విప్లవ పార్టీలు ఐక్యత చర్చలు కొనసాగిస్తున్నాయని సిపిఐ( ఎంఎల్) ప్రజా పంథా, సీపీఐ(ఎంఎల్) ఆర్ఐ, పిసిసి సిపిఐ( ఎంఎల్), పార్టీలు ఐక్యమవ్వాలని నిర్ణయించుకున్నామని అందులో భాగంగానే ఐక్యత మహాసభను మార్చి 3, 4, 5 తేదీలలో ఖమ్మంలో జరప నున్నామని ఆయన పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు రెండు నెలల పాటు ప్రచారం, నిర్మాణం ,ఫండ్ సేకరణలో కృషిని కొనసాగించాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు . దేశంలో ధనవంతులు పెరుగుతున్నారని, వ్యవసాయంలో మార్పులు వస్తున్నాయని, మారిన పరిస్థితులను అర్థం చేసుకొని విప్లవోద్యమ నిర్మాణానికి పూనుకోవాల్సిన విప్లవకారులు కాలం చెల్లిన పాత విధానాలని అనుసరించటం వల్ల ప్రజలకు దూరమవుతున్నారని మూడు విప్లవ పార్టీలు మారిన పరిస్థితుల కనుగుణంగా విప్లవోద్యమ నిర్మాణానికి పూనుకుంటాయని అందుకోసమే మార్చి మూడు, నాలుగు, ఐదు తేదీలలో దేశ నిర్దిష్ట పరిస్థితులను చర్చించుకుని ఐక్యమై దేశంలో బలమైన ఉద్యమానికి పునాదులు వేయనున్నామని ఆయన తెలిపారు. దేశంలో పాలకులు అధికారాన్ని నిలబెట్టుకొనుటకు సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసగిస్తున్నారని, సంక్షేమ ఫలాలు ప్రజలకు అందే విధంగా మనం పోరాడాలని అన్నారు.పాలకులు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, విద్యార్థి ,యువజన వ్యతిరేక, మహిళా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలకు సిద్ధమవ్వాలని అన్నారు. దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక,రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని నల్ల చట్టాలను కార్మిక కోడ్ లను తీసుకువచ్చి శ్రమజీవుల హక్కులను కాలరాస్తుందని సంపాదను సృష్టించే కష్టజీవులకు తిండి లేకుండా చేస్తుందని ఈ విధానాలపై ఈనెల 16న కార్మిక రైతాంగ సమ్మె జరగనుందని, ఈ సమ్మెను కార్మిక, కర్షక లోకం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు నాయిని రాజు, జిల్లా,డివిజన్,మండలం నాయకులు ఈసం శంకర్,యాకూబ్ షావలి,ఆర్ఎస్సి బోసు, పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్,బుర్ర వెంకన్న, కొమరం శాంతయ్య,బొర్ర వెంకన్న,సూర్ణపాక రామ్మూర్తి,కిరణ్,పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ,రాజు,కోడూరు జగన్,మోకాళ్ళ పాపారావు,ఈసం కృష్ణ, మోకాళ్ళ ఆజాద్,ఈసం లక్ష్మీనారాయణ,పూనెం లక్ష్మయ్య, ఊకె శ్రావణ్,మోకాళ్ళ పోతయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తల్లి రమాబాయి 126వ జయంతి వేడుకలు



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) - భద్రాచలం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో మాత రమాబాయ్ అంబేద్కర్ 126వ జయంతి పర్వదినాన్ని బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనముగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, బియస్పీ సీనియర్ నాయకులు కేవి.రమణ మాట్లాడుతూ ప్రతి పురుషుని విజయం వెనక ఒక స్త్రీ మూర్తి ఉంటుందని చరిత్ర, ఆధారంగా మహనీయురాలు మాత రమాబాయి అంబేద్కర్ త్యాగము ఎంతో గొప్పదని ఆయన కొనియాడారు. తల్లి రమాబాయి అంబేద్కర్ ఆవు పేడతో పిడికెలు తయారుచేసి వచ్చిన డబ్బుతో భావి భారత భవిష్యత్తు రూపకర్త బాబాసాహెబ్ అంబేద్కర్ విద్యాభివృద్ధి కొరకై వెచ్చించడం జరిగిందని ఇది ఆమె త్యాగానికి మచ్చుతునక. మహనీయురాలు రమాబాయి అంబేద్కర్ త్యాగాలను ప్రతిరోజు స్మరించుకుంటూ బతకాల్సిన అవసరం మనందరి బాధ్యత అన్నారు. అలాంటి మహనీయురాలుకు మనం ఏం ఇచ్చి రుణం తీర్చుకోగలం నిరంతరం ఆమె త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో రాబోవు తరాలకు మాత రమాబాయి అంబేద్కర్ త్యాగాలను వివరించాల్సిన అవసరం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ రమాబాయి నూట ఇరవై ఆరవ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కెవి.రమణ, ఇల్లందుల శేషు, పొడుతూరి రవీంద్ర ప్రసాద్ (పిఆర్ పి), కంచర్ల సింహాద్రి, ఈటె రాజేశ్వరరావు, నారాపోగు శ్రీనివాసరావు, పి.వెంకటేశ్వర్లు, కనుకు సాగర్, ధర్మయ్య, బానోత్ శ్రీనివాస్, గడ్డం సుధాకర్, మదార్, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టియుసి ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం

ఇల్లందు, సూర్య (మేజర్న్యూస్) - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై టిఆర్ఎస్ నాయకులు బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఐఎన్టియుసి ఆధ్వర్యంలో స్థానిక జెకె కాలనీలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతిని బట్టబైలు చేసినందుకే బాల్క సుమన్ రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఐఎన్టీయూసీ ఇల్లందు బ్రాంచ్ ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ప్రెసిడెంట్ మహబూబ్, అన్వర్, శ్రీనివాస్‌రెడ్డి, వీరన్న నాయక్, నాగేశ్వరరావు, మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## కారు ఆటో ఢీకొని వ్యక్తి మృతి.



అశ్వాపురం, సూర్య (మేజర్న్యూస్) - మండల కేంద్రంలో మంచి కంటి నగర్ సమీపంలో బుధవారం మధ్యాహ్నం ఆటో కారు ఢీకొని ప్రమాదం సంభవించింది. వివరలోకి వెళితే మణుగూరు నుండి కొత్తగూడెం వెళుతున్న కారు అశ్వాపురం నుండి మణుగూరు వెళ్తున్న ఆటో డి కొనడంతో మనుబోతుల గుడానికి చెందిన వ్యక్తి సారయ్య ఆటో డ్రైవర్‌కి బలమైన గాయాలు కావడంతో సమాచారం తెలుసుకున్న అశ్వాపురం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని హుటాహుటిన మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న డ్రైవర్ ఏనిక సారయ్య చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలియజేశారు. బంధువుల ఫిర్యాదు మేరకు అశ్వాపురం పోలీసులు కేస్ దర్యాప్తు చేస్తున్నారు.



# డోర్నకల్ - మిర్యాలగూడ రైల్వే లైన్ అలైన్మెంట్ మార్చాల్సిందే..

**ప్రజాభిమతమే నా అభిమతం...**

**ప్రజలకు నష్టం జరిగితే సహించను**

**ఇప్పటికే విలువైన భూములు కోల్పోయారు..**

**డోర్నకల్ - మిర్యాలగూడ రైల్వే లైన్**

**అలైన్మెంట్ పునఃపరిశీలన చేయండి**

**లోక్ సభలో డోర్నకల్ - మిర్యాలగూడ రైల్వే లైన్‌పై**

**కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎంపీ నామ నాగేశ్వరరావు**



**ఖమ్మం సూర్య ప్రతినిధి :** ప్రజలకు, రైతులకు ఎంతో ఇబ్బంది కరంగా, నష్టదాయ కంగా పరిణమించిన ప్రతి పాదిత డోర్నకల్- మిర్యాల గూడ రైల్వే లైన్ అలైన్మెంట్ పున:పరిశీలన చేయాల్సిందేన ని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వర రావు లోక్ సభ సాక్షిగా అనేక రూపాల్లో కేంద్ర ప్రభుత్వం పై పెద్ద ఎత్తున వత్తిడి తీసుకొస్తు న్నారు. ఈ నేపధ్యంలో ఈ విషయమై బుధవారం కూడా లోక్ సభలో బలంగా ప్రస్తా వించి, కేంద్రంపై మరింత వత్తిడి పెంచారు. దక్షి ణ మధ్య రైల్వేలో కొత్తగా ప్రతిపాదించ బడిన డోర్నకల్-మిర్యాలగూడ రైల్వే లైన్ అలైన్మెంట్ పురోగతి ఎంత వరకు వచ్చిందని, ఈ విష యమై తాను ప్రతిపాదించి న అంశాలను పరిగణలోకి తీసుకున్నారా అని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను ప్రశ్నించారు.సారవంతమైన వ్యవసాయ భూములను కాపాడుకునేందుకు అనేక గ్రామాల రైతులు అలైన్‌మెంట్ మార్చాలని డిమాండ్ చేస్తున్నా రని మరోసారి గుర్తు చేశారు. అలైన్‌మెంట్‌ను మార్చడానికి తీసుకున్న చర్యలేమిటని కేంద్రాన్ని అడిగారు.ప్రతిపాదిత మార్గంలో ఎంతో విలువైన భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, పేదల ఇండ్లు ఉన్నాయి కనుక అలైన్మెంట్ మార్చాలని ఎంపీ రైల్వే మంత్రిని కోరారు.ఈ విషయమై ప్రస్తుత లైన్‌ను ఉద్దేశించిన ప్రయోజనం కోసం ఉపయోగించుకోవడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? అని నిలదీశారు. ప్రజల అభిమతమే తన అభిమత మని, వారికి నష్టం కలిగే దేనిని సహించనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలైన్మెంట్ మార్చాల్సిందేనని నామ కేంద్రానికి తేల్చి చెప్పి, పట్టుబ డుతున్నారు. ఇప్పటికే జాతీయ రహదారులు, నాగార్జున సాగర్, ఇతర వాటి వల్ల రైతులు తమ విలువైన భూములను కోల్పోయి, నష్టపోయారని, మళ్లీ ఇప్పుడు కూడా ఉన్న కాస్త భూములను కోల్పోవడానికి సిద్దంగా లేరని నామ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు.

**ఏదైనా డీపీఆర్ తర్వాతేనంటా...**

ఈ విషయమై రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వివరణ ఇస్తూ డోర్నకల్-మిర్యాలగూడ (97 కి.మీ) మధ్య కొత్త రైలు మార్గం కోసం సర్వే మంజూరు చేయబడిందని, వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక (డిపిఆర్) తయారీ కోసం సర్వే పనులు చేపట్టబడ్డాయని తెలిపారు. రైల్వే ప్రాజెక్టుల అమరిక, కార్యాచరణ వాణిజ్య అవసరాలు, సాంకేతిక-ఆర్థిక సాధ్యత, సామాజిక-ఆర్థిక తదితర అంశాలు పరిగణలోకి తీసుకుని, వాటి ఆధారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి చెప్పారు. వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) సిద్ధమైన తర్వాత తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మంత్రి వెల్లడించారు.

## ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుక



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 7ఖమ్మం నగరం భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత భాగస్వామి భారతమాత రమాబాయి అంబేద్కర్ జయంతిని ఖమ్మం నగరంలో 57వ డివిజన్లో కొరివి దయానంద అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ సందర్భంగా యూనిటీ ఆఫ్ మాల జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు పాల్గొని మాట్లాడుతూ మాతా రామాబాయి ప్రపంచంలో ఏ స్త్రీలు కూడా కష్టపడి పనిచేసి అట్టి డబ్బులను డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తమ చదువులకు అవసరాలకు పంపిన భారత మాత రమాబాయి మహా త్యాగమూర్తి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చింతమాల సుందర్రావు, కొప్పుల రామారావు, కరాటే వేణు, ఏజ్జు ఏలియా పట్టేటి ఉదయ్ గోలి గురవమ్మ ,హైమ ఏజ్జు మంజుల నాగేల్లి నాగరాజు కోళ్లపూడి అచ్చయ్య గండి ఉపేందర్ నెల్లూరి మహేష్ జమ్మి మహేష్ చింతమల్ల బాబు, గండి పండు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 7 రఘునాధపాలెం మండలం రాములు తండా గ్రామం బిఆర్ఎస్ పార్టీ వీడనాడి ఖమ్మం నగర అధ్యక్షులు మహమ్మద్ జావేద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రెండవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు మొదలయ్యాయనీ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని జావేద్ అన్నారు ఈ కార్యక్రమంలో రఘునాధపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య బాలాజీ, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బోడ తావూరియా నాయక్, వార్డు మెంబర్ బోడ లకపతి నాయక్, బానోతు మోహన్, బోడ హట్టి నాయక్, బానోతు చంద్రం నాయక్, మాజీ సర్పంచ్ బానోత్ వెంకట్రావు నాయక్ వీరి యొక్క కృషితో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి 40 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు



## తమ్మినేని వీరభద్రంను కలిసిన కారేపల్లి సీపీఎం నేతలు ..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 8)సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను కారేపల్లి మండల నేతలు కలిశారు.బుధవారం ఖమ్మంలోని సుందరయ్య భవన్‌లో తమ్మినేని కి పుష్పగుచ్చం ఇచ్చారు. త్వరితగతిన కోలుకోని ఆరోగ్యంతో పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గంటున్న తమ్మినేని అభినందించారు.తమ్మినేని ని కలిసిన వారిలో విశ్వనాధపల్లి ఎంపీటీసీ వడ్డె అజయ్‌బాబు,సీపీఎం మండల కార్యదర్శి కే.నరేంద్ర,ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు తదితరులు ఉన్నారు.

## మండలంలోని బెల్గావి రైలుకు గాంధీపురంలో హాల్టింగ్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 8) మండలం బెల్గావి-సికింద్రాబాద్-భద్రాచలంరోడ్ ఎక్స్‌ప్రెస్(07335/07336) కు కారేపల్లి మండలం గాంధీపురంలో హాల్డింగ్ ఇచ్చినట్లు సామాజిక కార్యకర్త వేముల రాంమూర్తి తెలిపారు.బెల్గావి ఎక్స్‌ప్రెస్ ఈనెల 5వ తేది నుండి భద్రాచలం రోడ్(కొత్తగూడెం) వరకు పొడిగించారు. ఆ ట్రైన్‌కు కారేపల్లి మండలంలో ఎలాంటి హాల్టింగ్ ఇవ్వక పోవటంతో ఈప్రాంత ప్రజలను ఉపయోగం లేకుండా పోయింది. దీనిపై సామాజిక కార్యకర్త వేముల రాంమూర్తి రైల్వే అధికారులకు పిర్యాదు చేయటంతో స్పందించిన ఆధికారులు ఈనెల 8వ తేది నుండి గాంధీపురం స్టేషన్‌లో హాల్టింగ్ ఇస్తున్నట్లు ప్రకటించారు.బెల్గావి నుంచి భద్రాచలం రోడ్ వెళు ృ(07335) రైలు గాంధీపురంకు ఉదయం 9.44 గంటలకు చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో భద్రాచలం రోడ్-బెల్గావి(07336) గాంధీపురంకు సాయంత్రం 5.00 గంటలకు వస్తుందని వేముల రాంమ్మూర్తి తెలిపారు. బెల్గావి ట్రైన్‌కు హాల్టింగ్ ఇచ్చిన రైల్వే అధికారులుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఎయిడ్స్ పై అవగాహన



**కొణిజర్ల సూర్య మేజర్ న్యూస్ :** కొణిజర్ల మండలం తుమ్మలపల్లి గ్రామం చెల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ వై.ఆర్ జి కేర్ స్కిం ఆధ్వర్యంలో ఎయిడ్స్ సుఖవ్యాదుల పై బుధవారం అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లింక్ ఎర్కర్స్ స్కిం డి ఆర్ పి శివయ్య మెట్వీటర్ ఆవుల నాగరాణి మాట్లాడుతూ ప్రతి ఒకరు కూడా అనేక రకాల వ్యాధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎయిడ్స్ అనేది అంటువ్యాది కాదు అంటించుకునే వ్యాధి అని వారు అన్నారు. గ్రామప్రజలు తగిన జాగ్రత్తలు పాటించడం వలన ఎయిడ్స్ ఇతర వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చని సూచించారు. ప్రజలు ప్రతి ఒక వ్యక్తిగత సంద్రం పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సీజనల్ వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు ఎయిడ్స్ అనేది చాపకింద నీరుల ప్రభులుతున్న కారణంగా ప్రతి ఒక్కరు ఈ వ్యాధి పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఎయిడ్స్ అనేది రక్త పరీక్షం ద్వారాని తెలుస్తుందిని కనుక ప్రతి ఒకరు 18 సం.లు పై బడి 60 ఏళ్ల లోపు వారు ప్రతి 6 నెలలకు ఒక్కసారి దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా రక్తపరీక్ష చేయించుకుని వారి హెచ్ ఐవి స్థితిని తెలుసుకోవాలని కోరారు ఒకవేళ హెచ్ఐవి సోకినట్లు అయితే భయపడాల్సిన అవసరంలేదని ఎ ఆర్ టి మందులు క్రమంతప్పకుండా వాడటం ద్వారా వారి జీవితకాలన్ని పెంచుకునే అవకాశం ఉండన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఏ. రేణుక గ్రామ కార్యదర్శితోపాటు ఎ.ఎన్ ఎం ఆకా వర్కర్లు, అంగనవాడి టీచర్లు, గ్రామస్థులు యువకులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో విద్యా రంగానికి 30% నిధులను కేటాయించాలి



ఖమ్మం సూర్య ప్రతినిధి : ఖమ్మం జిల్లా కేంద్రంగా ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి మంత్రి పొంగులేటి కి వినతి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ప్రవీణ్ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి క్యాంప్ ఆఫీసులో వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో విద్య రంగానికి 30 శాతం నిధులను కేటాయించాలని. తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి తొమ్మిది జిల్లాలలో ప్రభుత్వ యూనివర్సిటీలు ఉన్నాయని ఖమ్మం జిల్లా కేంద్రంలో కూడా ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులాలకు జనరల్ హాస్టళ్లకు సొంత భవనాలను నిర్మించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్స్ ను వెంటనే విడుదల చేయాలని పలు రకాలైన విద్యారంగ సమస్యలను వినతి పత్రం ద్వారా మంత్రికి అందజేశామని తెలిపారు వినతిపత్రం ద్వారా అందించిన సమస్యలన్నిటిని అసెంబ్లీలో ప్రస్తావించి విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పర్వీన్ జిల్లా నాయకులు తరుణ్ ,శరణ్య, వెంకటలక్ష్మి, రాజు తదితరులు పాల్గొన్నారు.అభినందనలతో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ 8465813109

# జాతర గతం కంటే గొప్పగా జరగాలి

**తీర్థాల జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయండి**

**సమీక్షా సమావేశంలో అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం**



ఖమ్మం సూర్య బ్యూరో: గతం కంటే గొప్పగా తీర్థాల సంగమేశ్వరుని జాతర జరిగేలా ఏర్పాట్లు చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి పొంగులేటి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి తీర్థాల సంగమేశ్వర స్వామి దేవాలయంలో తీర్థాల జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మార్చి 7 నుండి 11 వరకు 5 రోజులపాటు తీర్థాల జాతర జరుగనున్నట్లు తెలిపారు. సుమారు 5 నుండి 6 లక్షల మంది భక్తులు జాతరకు రానున్నట్లు అంచనా ఉందన్నారు. పారిశుద్ధ్య పరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ శివారులో పార్కింగ్ కు శుభ్రం చేయాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు సరిపోను ఉన్నట్లు, అదనంగా అవసరానికి త్రాగునీరు నిల్వచేస్తామన్నారు. త్రాగునీరు క్లోరినేషన్ చేయనున్నట్లు, పరీక్షలు చేపట్టి, సురక్షిత త్రాగునీరు అందించనున్నట్లు తెలిపారు. లీకేజీలు నియంత్రించాలన్నారు. స్నానాలకు నదిలో నీటికి చెక్ డ్యామ్ నుండి పంపే ఏర్పాటు చేయాలన్నారు. జాతరకు వచ్చే రహదారుల ప్యాచ్ వర్క్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జాతరకు ఆర్టీసీ నుండి 28 బస్సులు నడుపనున్నట్లు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బస్సులు, ట్రిప్పులు పెంపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవస్థానం భూమికి ఫెన్సింగ్ ఏర్పాటుచేసి, పెద్ద పెద్ద మొక్కలు నాటాలని, భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ స్థలం ఒక్క అంగుళం వదలకూడదని మంత్రి అన్నారు. కామంచికల్ వద్ద 125 మీటర్ల మేర రోడ్డు పనులు చేపట్టి పూర్తి చేయాలన్నారు. పల్లెగూడెం, గొల్లపాడు రోడ్డు నిర్మాణానికి సర్వే చేసి, ఖర్చు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. కళ్యాణమండపం బ్రహ్మాండంగా కట్టుకుందామని ఆయన అన్నారు. 90కెవిఎ ఓహెచ్ఎస్ఆర్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. నదికి కరకట్ట వదిలి, డబుల్ రోడ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఈ సమీక్ష లో జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, రూరల్ ఏసిపి బస్వారెడ్డి, పీఆర్ ఇఇ పాండురంగ విఠల్, మిషన్ భగీరథ ఇఇలు పుష్పలత, వాణిశ్రీ, మత్స్య శాఖ ఏడి ఆంజనేయ స్వామి, దేవాదాయ శాఖ సూపరింటెండెంట్ గౌరీశంకర్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రామకృష్ణ, ఎంపిడివో రవీందర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది




**ప్రభుత్వం పిలుపు మేరకు పారిశుద్ధ్యం పై పోరు సాగిద్దాం ఎంపీడీఓ కె.జమలారెడ్డి**

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ : మండల పరిధి లోని నేలకొండపల్లి, ముజ్జుగూడెం, కోనాయిగూడెం,ఆరెగూడెం గ్రామాలలో బుధవారం పారిశుద్ధ్యం పై ప్రత్యేక గ్రామ సభ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో కే జమలారెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం పిలుపు మేరకు చేపట్టిన పారిశుధ్యం పై పోరు సాగిద్దామని చెప్పారు. పారిశుద్ధ్యం పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన వారం రోజుల ప్రత్యేక కార్యక్రమం ను విజయవంతం చేయాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కలెక్టర్ ఆదేశాల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈ జీఎస్ ఏపీవో సునీత,నేలకొండపల్లి మేజర్ పంచాయతీ కార్యదర్శి దేవేందర్,రవికుమార్,రామారావు,బోళ్ల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ పథకంలో పాఠశాలల ఎంపిక కొరకు దరఖాస్తులు ఆహ్వానం

**షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ**



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖచే నిర్వహించబడుతున్న బెస్ట్ అవైలబుల్ పథకంలో పాఠశాలల ఎంపిక కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటన తెలిపారు. దరఖాస్తు చేసుకునే పాఠశాలలు స్టేట్ బోర్డు, సెంట్రల్ బోర్డు గుర్తింపు పొంది ఉండాలని, సంబంధిత పాఠశాలలో గత ఐదు సంవత్సరాలలో 7వ తరగతి, 10 వ తరగతిలో 90 శాతం కంటే ఎక్కువ ఫలితాలు, 50శాతం కంటే ఎక్కువ మొదటి శ్రేణి లోఉత్తీర్ణత సాధించి ఉండాలని పేర్కొన్నారు. సంబంధిత పాఠశాలలు మంచి విద్యా ప్రమాణాలు కలిగి, విశాలమైన గదులు, వసతి, సువిశాలమైన క్రీడా ప్రాంగణం, క్రీడా పరికరాలు, పాఠశాల లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్ కలిగి ఉండాలని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన అర్హత కలిగిన బోధన సిబ్బంది, 50 శాతం కంటే ఎక్కువ సాధారణ సిబ్బంది కలిగి ఉండాలని తెలిపారు. పైన పేర్కొనబడిన అర్హతలు గల పాఠశాలలు తమ ప్రతిపాదనలను అన్ని సర్టిఫికెట్లతో ఈ నెల 20వ తేదీ లోపు డిప్యూటీ డైరెక్టర్ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వెంకటాయపాలెం, ఖమ్మం కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు

# జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పాలేరు గ్రామంలో పలు వ్యవసాయ క్షేత్రాలను జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏఈవోలు పంట నమోదును త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వరిలో ప్రస్తుతం అగ్గి తెగులు మరియు కాండం తొలిచేపురుగు ఉధృతి ఎక్కువగా ఉందని వాటి నివారణకు సరైన చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. అదేవిధంగా మోతాదుకు మించి ఎరువులను వాడరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రవితేజ , వంశీకృష్ణ పాల్గొన్నారు.

పంటల నమోదును త్వరితగతిన పూర్తి చేయాలి

# లక్ష్మాతండా గ్రామంలో చోరీ

### లక్ష లోపు బంగారం,నగదు అపహరణ

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (7) :** మండల పరిధి లక్ష్మాతండా గ్రామానికి చెందిన భానోత్ భాస్కర్ ఆయన సతీమణి ఈరమ్మ ,వీరు ఆదివారం సాయంత్రము, తన కూతురు వద్దకు ఖమ్మం వెళ్లారని , అట్టి విషయాన్ని కొందరు దుండగులు అదునుగా భావించారు .

**పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి :**

బుధవారం అర్ధ రాత్రి సమయంలో ఇంటి తలుపు కు ఉన్న తాల్లాన్ని పగులగొట్టిన విషయాన్ని, భాస్కర్ ఇంటి ప్రక్కన ఉన్న వాళ్ళు ఉదయాన్నే భాస్కర్ ఇంటి వద్దకు పది సంవత్సరాల బాలిక దీపిక ఇంటి పరిసర ప్రాంతం శుభ్రం చేద్దామనే క్రమంలో ఒక్క సారిగా తలుపు వంక చూడగానే తలుపుకు ఉన్న తాళం పగుల గొట్టినట్టుగా ఉందని ,ఆ బాలిక దీపిక వారి కుటుంబ సభ్యులకు విషయాన్ని తెలిపిందని, వెంటనే ఇట్టి విషయాన్ని , ఖమ్మం వెళ్లిన భాస్కర్ కు దీపిక, కుటుంబ సభ్యులు, భాస్కర్ ఇట్టి విషయాన్ని చరవాణి ద్వారా వివరించగా,వేణు వెంటనే, ఖమ్మం నుండి బయలు దేరిన భాస్కర్ తన స్వగ్రామమైన లక్ష్మాతండా గ్రామానికి చేరుకుని, వెంటనే ఇట్టి విషయం పై కల్లూరు పోలీసులకు సమాచారాన్ని ఇవ్వడం జరిగిందని, ఎస్సై షాకిర్ , ఖమ్మం ఫింగర్ ప్రింట్స్ పోలీసులకు చరవాణి ద్వారా పోలీసులకు



సమాచారం అందించగా ,వారు, ఎస్సై షాకీర్ ఘటనా స్థలానికి చేరుకొని, అక్కడ వాతావరణం అంతా క్షుణ్ణంగా పరిశీలించి, వేలి ముద్రలను వారు సేకరించారని బాధితుడు భాస్కర్ తెలిపారు .ఇంట్లో బీరువా పగుల గొట్టి బంగారు ఆభరణాలు, కొంత నగదు, అపహరించారని, బాధితుడు తెలిపారు. ఇట్టి విషయం పై కల్లూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు అమలుకై గ్రామ సభలు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** గ్రామాల్లో బుధవారం నుండి ఈనెల 15 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఆయా గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు అనిశెట్టి. పున్నం చందర్, అశోక్, వీర భద్రమ్మ, కరుణాకర్ రెడ్డి, రాజేష్, సరిత, వెంకట శాస్త్రి ల అధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్యక్రమాలు తొమ్మిది రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల్లో మురుగు కాలువల శుభ్రం, రహదారులపై చెత్త తొలగింపు, ప్రజాప్రయోజన స్థలాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు పంచాయతీ పరిధిలో అన్ని ఇళ్లలో డ్రైడే పాటించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, వారిలో అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో యువత స్వయం సహాయక సంఘాలు స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం చేయాలని కోరారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయనుందని నిధులు మంజూరు అనంతరం గ్రామాల అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యంగా ఉందని ప్రజలు సమస్యను అధికారులకు తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో అన్ని పనులు చేపడతామని ప్రత్యేక అధికారులు పేర్కొన్నారు. ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వేసవికాలం లో మంచినీటి ఎద్దటి లేకుండా చూడాలని పంచాయితీ సిబ్బందికి సూచించారు.

# మండలంలోని పలు ఎరువుల దుకాణాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

### ఎరువుల ను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయి

### జిల్లా వ్యవసాయాధికారి యం.విజయనిర్మల



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** ఎరువుల దుకాణాలలో అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని జిల్లా వ్యవసాయాధికారి యం. విజయనిర్మల హెచ్చరించారు.బుధవారం మండలం లోని మంగాపురం,నాచేపల్లి, నేలకొండపల్లి గ్రామాలలో ఎరువుల దుకాణాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల గోడౌన్లను తనీఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. స్టాక్ రికార్డుల ప్రకారం ఉండా లేదా అని స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు....ఎరువులును ఈ పాస్ ద్వారా విక్రయాలు జరపాలని ఆదేశించారు.వెంటనే రైతులకు రశీదులు అందించాలని సూచించారు.గోడౌన్ లోని స్టాక్ రిజిషర్ లో తప్పని సరిగా నమోదు చేయాలని అన్నారు.ప్రతీ రోజు క్రమం తప్పకుండా రికార్డులు వ్రాయాలని అన్నారు.లేని పక్షంలో చర్యలుతీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.రైతులు అధికంగా మోతాదుకు మించి ఎరువులు వినియోగం వలన పెట్టుబడి పెరగటం తెగులు అధికంగా వస్తున్నాయని పేర్కొన్నారు.వ్యాపారులు సొసైటీ సిబ్బంది ఎక్కడైనా అధిక ధరలకు విక్రయిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు.రైతులకు నిర్ణిత ధరలకు మాత్రమే విక్రయించాలని ఆదేశించారు.అదేవిధంగా రైతులకు సరిపడా నిలవలు ఉంచుకోవాలని అన్నారు.రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేసిన సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# సమస్త స్త్రీ జాతికి ఆదర్శమూర్తి మాత రమాబాయి



### రమాబాయి అంబేద్కర్ 127వ జయంతి

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 7 రఘునాథపాలెం మండలం పువ్వాడ ఉదయ్ నగర్ లో మాత రమాబాయి అంబేద్కర్" వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం అధ్యక్షురాలు పి. రమాదేవి మాత రమాబాయి అంబేద్కర్ 127 వ జయంతి ఉత్సవాలను వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూక్యా మణి అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా సంఘం అధ్యక్షురాలు పి. రమాదేవి, ఖమ్మం నగర సఖి సెంటర్ అడ్మిన్ సరిత, సఖి సెంటర్ అడ్వకేట్ ఇమ్మడి అంజని, జర్నలిస్ట్ మధులత, స్థానిక నాయకులు బాబూలాల్,ఎల్ హెచ్ పిఎస్ నాయకులు బద్రునాయక్ , తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు నరేంద్ర మరియు మహిళా సంఘం నాయకులు ఉపేంద్రమ్మ, అనంతలక్ష్మి, సునీత, రమ్య, నాగలక్ష్మి, ఝాన్సీ, జ్యోతి , పువ్వాడ ఉదయనగర్ మహిళలు, గ్రామపెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షులు దేవి మాట్లాడుతూ రమాబాయి దేశానికి మహిళా లోకానికి ఆదర్శవంతులు అని ఆమె సేవల ఫలితంగానే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచన సంపూర్ణంగా రాయగలిగారని తెలిపారు. ఎన్ని ఇబ్బందులకు గురైన చలించకుండా భర్తకి సహాయ సహకారాలు అందించి ఎంతో ఉన్నత విద్యావంతుడుగా తీర్చిదిద్దిన వీర వనిత రమాబాయి అంబేద్కర్ అని ఆమె ఉద్ఘాటించారు సఖి సెంటర్ అడ్మిన్ సరిత మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు ఎన్నో రకమైన ఒత్తిడి లకు ఆందోళనలకు గురి అవుతున్నారని అటువంటి సందర్భాలలో వారందరూ మహిళా చట్టాల పై అవగాహన పెంచుకోవాలని సూచించారు మహిళలు రానున్న రోజులలో మరిన్ని అవకాశాలను వాడుకొని రాజకీయంగా సామాజికంగా కుటుంబ పరంగా ఎన్నో విజయ అవకాశాలను వారు అందుకోవాలని సూచించారు. మహిళా సంఘాలు మహిళల యొక్క సాధక బాదకాలలో తోడుగా ఉండి మహిళలను మానసికంగా చైతన్య పరచాలని ఆ విధంగా వారికి తోడ్పాటు అందించాలని కోరారు. అడ్వకేట్ అంజని మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై గృహహింసలపై పని ప్రదేశంలో మహిళలపై జరిగే లైంగిక వేధింపుల పైన మహిళలు అవగాహన కలిగి ఉండాలని ప్రతి మహిళ తమ ఎదిగిన బాలికల అవసరాలను ఎప్పుడు గమనిస్తూ ఉండాలని సమాజంలో వారిపైన ఏ ప్రదేశంలోనైనా ఎటువంటివైనా లైంగికంగా శారీరకంగా గాని అసభ్యకర సందర్భాలలో జరిగిన విషయాలపట్ల జాగ్రత్తలు తమ ఆడపిల్లలకు తెలియపరచాలని సూచించారు ముఖ్యంగా యుక్త వయసు ఆడపిల్లల తల్లులు వారి ఆరోగ్యం పట్ల అలవాట్ల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు మహిళలు ఎన్నో ఏళ్లుగా వివక్షకి, చదువుకి దూరమై ఉన్నారని కానీ నేటి సమాజంలో స్త్రీలు చాలా జాగ్రత్తతో అన్ని విషయాలలో ముందంజలో ఉండేందుకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని అందుకు తగ్గట్టుగానే మహిళలు వాటిని వాడుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మూడ్ బాబూలాల్ మహిళా సంఘానికి శుభాకాంక్షలు తెలియజేశారు ఇటువంటి కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని తెలియజేశారు



# ఈ నెల 16 జరుగు దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయండి

– సీఐటీయూ.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె ,గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పతల నరసింహారావు పిలుపునిచ్చారు.బుధవారం స్థానిక బిల్డింగ్ అడ్డాపై జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాల ఆరంభిస్తుందని, 29 చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్లుగా విభజించిందని రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చిందని, వ్యవసాయ కూలీలు ఉపాధి కూలీలకు బడ్జెట్లో నిధులు అరకొర కేటాయింపులు చేసి నిర్వీర్యం చేసిందనిఆయన విమర్శించారు. అధిక ధరలను అదుపు చేయలేకపోతుందని అధానీలకు, అంబానీలకు కొమ్ముగాస్తు కార్మిక వ్యతిరేక విధానాల అవలంభిస్తున్న బిజెపి పార్టీ ని రాబోయే ఎన్నికల్లో ఇంటికి పంపాలని ఆయన పిలిపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ, తాళ్లూరి కృష్ణ, కూకట్ల శంకర్, కామ నాగరాజు, మహమూద్, లక్ష్మణ్ పాసి,పవన్ పాసి, సుగుణ,రాము,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## జ్యూడిషల్ ఆఫీసర్లను మర్యాదపూర్వకంగా కలిసిన కొత్తగూడెం డిఎస్పి



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–కొత్తగూడెం కోర్టులలో జుడిషల్ ఆఫీసర్లను కొత్తగూడెం డి.ఎస్.పి షేక్ అబ్దుల్ రెహమాన్ మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. రెండవ అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కే. సాయి శ్రీ, మూడవ ఆదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి. శివ నాయక్ లను లక్ష్మీదేవి పల్లె సబ్ ఇన్స్పెక్టర్ పి సంతోష్ లు మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో ఉన్నారు.

## చరిత్ర విభాగంలో అరుణకు డాక్టరేట్

**– అరుణను అభినందించిన ఆచార్యులు మనోహర్ మల్లారెడ్డి**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్న్యూస్) – పాత కొత్తగూడెంలో గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగ అధిపతిగా అధ్యాపకురాలుగా విధులు నిర్వహిస్తున్న అరుణ ప్రొఫెసర్ డాక్టర్ మనోహర్ డీన్ ఆఫ్ సోషల్ సైన్స్ కాకతీయ విశ్వవిద్యాలయం నేతృత్వంలో హైదరాబాద్ సంస్థానంలో మహిళా విద్యాభివృద్ధి 1853, 1940 8 అనే అంశంపై పరిశోధన సమర్పించి డాక్టర్ డిగ్రీని పొందడం జరిగింది. నల్గొండ జిల్లా నకిరేకల్ మండలం మండలాపురం గ్రామానికి చెందిన అరుణ చరిత్ర విభాగంలో డాక్టర్ అందుకోవడంతో పలువురు అభినందనలు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బి.రాజేశ్వరి, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం అరుణాని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.



# పెండింగ్ లో ఉన్న ఆసరా పెన్షన్లు వెంటనే విడుదల చేయాలి

–అర్హులైన వారందరికీ పెన్షన్లు, రేషన్ కార్డులు తక్షణమే ఇవ్వాలి

–కౌన్సిలర్ వై. శ్రీనివాస్ రెడ్డి





కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–పెండింగ్లో ఉన్న ఆసరా పెన్షన్లు వెంటనే విడుదల చేయాలని కౌన్సిలర్ వై. శ్రీనివాస్ రెడ్డి కోరారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు కూలీలైన్ లోఆసరా పెన్షన్ లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్హులైన పేదలందరికీ పెన్షన్లు, రేషన్ కార్డులు తక్షణమే ఇచ్చి పేదలందరికీ న్యాయం చేయాలని ప్రభుత్వానికి అధికారులకు విన్నవించారు.వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు ఆసరా పెన్షన్లు ప్రతి నెల సరైన సమయంలో, సకాలంలో అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మందులకు, కనీస ఖర్చులకు చేతిలో చిల్లి గవ్వ లేక మానసికంగా బాధపడుతున్నారని, పెండింగ్ లో ఉన్న ఆసరా పెన్షన్లను తక్షణమే విడుదల చేయాలని, అదేవిధంగా ఆసరా పెన్షన్లు ప్రతినెల 1వ తేదీ నుండి 10వ తేదీ లోపు అందించాలనిప్రభుత్వఅధికారులకు, జిల్లా కలెక్టర్కి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆసరా పెన్షన్ లబ్ధిదారులు, వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ యూనిటీ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం లో సమ సమాజ స్థాపన కోసం, నూతన ప్రజా తంత్ర విప్లవం, సోషలిజం కోసం ఏకీభవంగాల మూడు విప్లవ పార్టీలైన సిపిఐఎంఎల్ ప్రజాపంథా, సిపిఐ ఎంఎల్ ఆర్ఐ.పిసిసి సిపిఐ ఎంఎల్ పార్టీలు ఒకే విప్లవ పార్టీగా అనగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ గా ఏర్పాడాలని నిర్ణయించాయి. దీనిలో భాగంగా మార్చి 3 ,4 ఐదు తేదీలలో ఖమ్మంలో జాతీయస్థాయి మహాసభలు జరుపుకుంటున్నాయని సిపిఐఎంఎల్ ప్రజాపంథా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి, జిల్లా నాయకులు ముద్దాబిక్షం తెలిపారు . ఈ సభల సందర్భంగా మార్చి 3న ఖమ్మం పట్టణంలో వేలాది మందితో భారీ ర్యాలీ బహిరంగ సభ జరుగుతున్నదని, ఈ సభలో జిల్లా ప్రజానికం పెద్ద ఎత్తున కార్మిక వర్గం రైతాంగం పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహాసభల జయప్రదం కై ప్రచురించిన పోస్టర్ ను భద్రాద్రి కొత్తగూడెం ప్రజాపంథాజిల్లా కార్యాలయం వద్ద పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి,రాష్ట్ర నాయకులు గోకినపల్లి వెంకటేశ్వరరావు, ముద్దా బిక్షం జిల్లా నాయకులు అమర్లపూడి రాము, జాటోత్ కృష్ణ, నూప భాస్కర్, సీవై పుల్లయ్య, మాచర్ల సత్యం, డివిజన్ నాయకులు నూపా సరోజ, పెద్దబోయినసతీష్, ముత్యలరావు ,రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్త కార్మిక- రైతు భారత్ బంద్ ను జయప్రదం చేయండి..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) ఈ నెల 16 న జరిగే భారత్ బంద్ లో కార్మికులు రైతులు, ఆటో కార్మిక సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని అఖిలపక్ష నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం అఖిలపక్ష నాయకులు సమావేశం నిర్వహించుకుని మాట్లాడుతూ కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ లక్షలాది కుటుంబాలను కలిసి శ్రామికుల ప్రచారం చేయాలని, ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల రైతు గ్రామీణ భారత్ బంద్ నిర్వహించాలని, రైతులు ట్రాక్టర్లు, ఎడ్లు, బండ్లు, అరకలు తీసుకొని రోడ్లపై నిరసన తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు షేక్ ఉమర్, జంగిలి వెంకటరత్నం, ధర్మయ్య, వెంకటేశ్వర్లు, కృష్ణ, సూర్యం, చారి, కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ కలెక్టర్చే ప్రశంసా పత్రం అందుకున్న రొయ్యల చరణ్...



దమ్మపేట సూర్య (మేజర్న్యూస్) – స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం చదువుతున్న రొయ్యల చరణ్ బుధవారం జిల్లా డిప్యూటీ కలెక్టర్ రాంబాబు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా జాతీయస్థాయిలో ఢిల్లీలో జరిగిన ఇన్స్పైర్లో పాల్గొని ప్రతిభా ప్రశాంత పత్రాన్ని అందుకున్నాడు. ఇటీవల హర్యానాలోని ఫరీదాబాద్లో జరిగిన ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ ఆహ్వానం అందుకొని పాల్గొనడంతో ప్రముఖ శాస్త్రవేత్తల ప్రశంసలు అందుకొని ఉత్తమ భాగస్వామ్య ప్రశాంత పత్రాన్ని అధికారులచే అందుకున్నాడు. ఈ దిశలోనే ప్రశంసా పత్రంతో పాటు అధికారులు సర్టిఫికెట్ను అందజేశారు. ఈ సందర్భంలోనే ప్రశంసా పత్రాన అందుకున్న రొయ్యల చరణ్ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, పాఠశాల ఉపాధ్యాయులు ఎస్కే.మస్తాన్ వలి,రాంబాబు, భాస్కరాచారి, తదితరు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం

పాల్వంచ, సూర్య (మేజర్న్యూస్) – రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. బుధవారం రాష్ట్ర వ్యాప్తం జరిగిన నిరసన కార్యక్రమంలో భాగంగా స్తానిక అంబేద్కర్ సెంటర్లో సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎడిఎం కో–ఆర్డినేటర్ బద్ది కిషోర్, ముఖ్యనాయకులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చిత్రపటానికి పాలాబిషేకం చేశారు. అనంతరం స్థాని పట్టణ పోలీస్స్టేషన్లో బాల్క సుమన్పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ రేవంత్రెడ్డిపై అనుచిత వాఖ్యములను ఖండిస్తున్నామన్నారు. ముమ్ముందు ఇలాంటి వ్యాఖ్యలు ఎవరు చేసిన సహించేది లేదన్నారు. చేతనైతే ప్రభుత్వానికి నిర్మాణాత్మక సూచనలు ఇస్తే మంచిదని, కానీ ఇలాంటి అవక్కులు, చెవాకులు చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ టౌన్ యూత్ ప్రెసిడెంట్ మదు, చాంద్పాషా, సూర్యకిరణ్, శాంతివర్ధన్, ఆవుల మధు, ఉపేందర్, వీరు నాయక్, దశరద్, గౌస్, సందీప్, చంద్రు, రెహమాన్, మహిలా నాయకులు పాల్గొన్నారు.



# నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేస్తూ నిర్ధేశించిన లక్ష్యన్ని చేరుకోవాలి

**– కిష్టారం ఓసిలో మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యుల సమావేశం**





కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి సంస్థలోని ఉద్యోగులందరూ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తూ వినియోగుదారులకు అందించేందుకుగాను ప్రతి ఒక్కరు మనకు నిర్దేశించిన లక్ష్యన్ని రక్షణతో సమైఖ్యంగా, సమర్ధవంతంగా, సక్రమంగా, నిజాయితీతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని జిఎం షాలెంరాజు తెలిపారు. బుధవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేంరాజు ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలోని కిష్టారం ఓసిలో మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశానుసారం మొత్తం 11 ఏరియాలలో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కిష్టారం ఓసికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని ఎటువంటి యాక్సిడెంట్ లేకుండా 83 రోజుల ముందుగానే ఉత్పత్తి సాధించి ఈ ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థలోనే మొదటిగా నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన కిష్టారం ఓసి ఉద్యోగులందరకి మల్టీ కమిటీ టీం సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలియచేశారు. ఇదే స్ఫూర్తితో రాబోయే ఆర్థిక సంవత్సరంలో కూడ కిష్టారం ఓసికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ సందర్భంగా ఎస్ ఓటు జిఎం మాట్లాడుతూ మన సంస్థ, మన గని మన బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ యొక్క స్థితిగతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితో నాణ్యత గల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుదాం, సంస్థను ముందుకు తీసుకుపోదామని తెలిపారు. అనంతరం డిజిఎం (ఐఈడి) ఎన్.యోహాన్ మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం యొక్క ఉద్దేశమును అనగా సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం, ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జీవీ కోటిరెడ్డి, ఎజిఎం (ఫైనాన్స్) కే.హనా సుమలత, డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్, పర్సనల్ మేనేజర్ బి.శివ కేశవరావు, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వీ.నరసింహారావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రమణారావు, మేనేజర్ బి.రామకృష్ణ, రక్షణ అధికారి గోపికిషోర్ సంక్షేమ అధికారి వి.సందీప్, ఇతర ఉద్యోగులు, సూపర్వైజర్లు, అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ కౌన్సిలర్ ఆస్తులు ధ్వంసం

**– ఫారెస్ట్ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టారని అధికారుల వివరణ**
**– ఇల్లందు మున్సిపల్ ఛైర్మన్ అవిశ్వాసానికి మద్దతు తెలిపినందుకే అంటున్న బాధితులు**
**– ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం... మాజీ ఎమ్మెల్యే హరిప్రియ**









హరిప్రియ

ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) – ఫారెస్ట్ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టారన్న ఆరోపణలపై ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు మహబూబాబాద్ రోడ్‌లోని రాజీవ్‌నగర్‌లో 21 వ వార్డు కౌన్సిలర్‌కు చెందిన కట్టడాలను బుధవారం తెల్లవారుజామున కూల్చివేశారు. వివరాల్లోకి వెళ్తే స్థానిక 21 వ వార్డుకు చెందిన కొండపల్లి సరిత కుటుంబ సభ్యులు గత కొన్ని సంవత్సరాలుగా మహబూబాబాడ్ రోడ్‌లోని రాజీవ్ నగర్‌లో మామిడితోటతో పాటు, కోళ్ల ఫారం, ఇతర నిర్మాణాలను చేపట్టారు. ఫారెస్ట్ భూమిలో నిర్మాణాలు చేపట్టారు అంటూ సంబంధిత అధికారులు కూల్చివేయడంతో ఇరువర్గాల మధ్య పెద్ద ఎత్తున వాదోపవాదాలు జరిగాయి. అయితే ఈనెల 5న జరిగిన మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావుపై అవిశ్వాస పరీక్షకు ప్రధాన పాత్ర వహించారన్న కక్ష సాధింపు చర్యతో ధ్వంసం చేశారని టీఆర్ఎస్ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. ఇదిలా ఉండగా భూమిపై తమకు సర్వహక్కులు ఉన్నాయని ఇందుకు సంబంధించిన డాక్యుమెంట్లు కూడా ఉన్నాయని కుటుంబసభ్యులు వాదిస్తున్నారు. కనీసం ఎలాంటి నోటీసు లేకుండా తమ భూమిలో ఉన్న కట్టడాలను ధ్వంసం చేశారని పేర్కొన్నారు.

– టిఆర్ఎస్ శ్రేణులపై దాడులు ఆపకపోతే ఎంతటి పోరాటానికైనా సిద్ధం..మాజీ ఎమ్మెల్యే హరిప్రియ

టిఆర్ఎస్ కౌన్సిలర్ల ఇళ్లపై దాడులు ఆపక పోతే ఎంతటి పోరాటాల కైనా సిద్ధమని మాజీ శాసనసభ్యులు హరిప్రియ అన్నారు. సంఘటన స్థలాన్ని బుధవారం మధ్యాహ్నం సందర్శించి బాధితులను ఓదార్చారు. ఇది కక్ష సాధింపు చర్యల ప్రభుత్వమని, ప్రజలు సుఖంగా జీవించ లేని పరిస్థితి ఏర్పడిందని, త్వరలోనే చమర గీతం పాడడానికి సమయం ఆసన్నమైనది ఆమె అన్నారు. ఈనెల 5న జరిగిన మున్సిపల్ ఛైర్మన్ అవిశ్వాస పరీక్షలో పాల్గొన్న కౌన్సిలర్ల పై కక్ష సాధింపు చర్యలు మొదలయ్యాయని ఆమె అన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్ త్పార్టీ పెద్దలకు ఇది న్యాయం కాదని ఆమె అన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**– విద్యాశాఖ అధికారికి వినతి పత్రము అందజేసిన యుటిఎఫ్..**



భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – భద్రాచలం మండలకేంద్రంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పలుసమస్యలను వెంటనే పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ అధ్వారములో మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. సిడబ్ల్యూఎస్ ఎన్ ట్రైనింగ్ పొందిన వారికి 5 రోజుల సీసీఎల్ ఎస్ మంజూరు చేయాలని, ఇంటర్మీడియట్ ఎగ్జామినేషన్ విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు టెన్త్ ఎగ్జామినేషన్ డ్యూటీలు వేయకుండా మినహాయించాలని, అదే సందర్భంలో పాఠశాలలోని 50% ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు చేపట్టాలని, 2022 పబ్లిక్ పరీక్షల విధులలో పాల్గొన్న ఉపాధ్యాయులకు, బోధినేతర సిబ్బందికి సంపాదిత సెలవులు మంజూరు చేయాలని, పాఠ్యపుస్తకాలు ఈ విద్యా సంవత్సరంలో అన్ని పాఠశాలలకు అన్ని టైటిల్స్ అందలేదు, కావున రాబోయే విద్యా సంవత్సరంలో అన్ని పాఠశాలలకు అన్ని టైటిల్స్ అందేలా చూడలని, యూనియన్ కోఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేయాలని, యూనిఫార్మ్ కుట్టుటకు ప్రభుత్వం వారిచ్చే స్టిచ్చింగ్ చార్జీలు సరిపడటం లేదని యూనిఫామ్ కుట్టుటకు ఎవరూ ముందుకు రావడంలేదని కావున మండల స్థాయిలో స్వచ్ఛంద సంస్థలతో మాట్లాడి ప్రధానోపాధ్యాయులకు ఇబ్బంది లేకుండా చూడాలని తదితర అంశాలపై మండల విద్యాశాఖ అధికారి సమస్యలకు పరిష్కారం చూపుతూ తాగు ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మండల అధ్యక్షులు జె.శ్రీను, ఉపాధ్యక్షులు ఎస్.ఆశాలత, మండల ప్రధాన కార్యదర్శి ఎస్.విజయ్‌కుమార్, సీనియర్ నాయకులు రాజ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిలివేరి మల్లికార్జున్ పుట్టినరోజు వేడుకలు



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) – స్థానిక కలాసిబస్తిలో పుట్టి, పెరిగి వృత్తిరీత్యా హనుమకొండలో స్థిరపడిన సిరివేరి మల్లికార్జున్ రావు పుట్టినరోజు వేడుకలను బంధుమిత్రులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా 12 వార్డు కౌన్సిలర్ సిలివేరి అనిత సత్యనారాయణ ఆధ్వర్యంలో పట్టణంలోని కలసి బస్తీ లో గల పురాతన రామాలయం గుడి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారి బంధువులకు, చిన్ననాటి మిత్రులకు బస్తీ వాసులకు విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జునరావు మాట్లాడుతూ నేను పుట్టి పెరిగిన ఈ ఇల్లందు పట్టణ కళాసి బస్తీలోనే మిత్రులు, బంధువులు, బస్తీ వాసులతో కలిసి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. స్వర్గీయులు మా అన్నగా రైన సిలివేరి ధర్మయ్య, వారి మిత్రులు కొల్లి సత్తి రెడ్డి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని, వారు బస్తీ ప్రజలతో కలిసి చేసినటువంటి సేవలను మరువలేమన్నారు. ఈ ఆలయ నిర్మాణానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో సిలివేరి సత్యనారాయణ, కొల్లి సంజీవరెడ్డి, గంజి శంకర్, బొబ్బిశెట్టి వెంకటయ్య, బండ పోశం, అర్జున్ రెడ్డి, నాగరాజు, మహేష్, శ్రీహరి,కొంటు ఆంజనేయులు మిత్రులు బస్తీ వాసులు పాల్గొన్నారు.



# దొంగను అరెస్ట్ చేసిన భద్రాచలం పోలీసులు



**–అరకిలో వెండి తులం బంగారం స్వాధీనం....**
**–రాత్రి వేళల్లో తాళాలు వేసిన ఇళ్లలో చోరీలు....**

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) – తాళాలు వేసిఉన్న ఇండ్లలో ఇంటి తాళాలు పగల కొట్టి రాత్రివేళ వరుసగా దొంగతనాలకు పాల్పడుతు బంగారం వెండి దోసుకుంటున్న ఓ దొంగను బుధవారం భద్రాచలం పోలీసుల అరెస్ట్ చేశారు.... పోలీసులు తెలియజేసిన వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.పాల్వంచ కు చెందిన బానోతు ప్రశాంత్ ఇప్పటికే పలు పోలీస్ స్టేషన్లో పరిధిలో భద్రాచలం కొత్తగూడెం పాల్వంచ ఖానాపురం ఇండ్లలో పలు దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చాడు. పాల్వంచలోని గట్టాయిగూడెం లో డిసెంబర్ నెలలో ఒక తాళం వేసిన ఇంటి తాళం పగలగొట్టి సుమారు ఒక తులం బంగారు వస్తువులు దొంగతనం చేసిన తర్వాత, తిరిగి మరల భద్రాచలంలోనీ వెంకటేశ్వర కాలనీలో రాత్రి పూట మరొక ఇంటిలో అరకిలో వెండి వస్తువులు దొంగతనం చేయగా సీసీ కెమెరాల సహాయంతో భద్రాచలం పోలీసులు గుర్తించి బానోత్ ప్రశాంతను అదుపులోనికి తీసుకొని, విచారించగా చేసిన నేరాలు ఒప్పుకొని వస్తువులను కూడా పోలీసు వారు రాబట్టడం జరిగింది. బుధవారం ఆర్టీసీ బస్టాండ్ లో నేరస్తుడు అయిన బానోతు ప్రశాంతును బంగారు, వెండి వస్తువులతో సహా పట్టుకొని విచారణ అనంతరం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరిగింది. దొంగను చాకచక్యంగా పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన భద్రాచలం పోలీసులను భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్, ఐపీఎస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ నాగరాజు రెడ్డి, పట్టణ మహిళా ఎస్సై విజయలక్ష్మి పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, యువత అవగాహన కలిగి ఉండాలి

– సైబర్ క్రైమ్ డిఎస్పి



లక్ష్మీదేవిపల్లి, సూర్య (సూర్యమేజర్) – సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సైబర్ క్రైమ్ డిఎస్పి అన్నారు. ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు బుధవారం రోజు లక్ష్మీదేవి పల్లి మండలం లోని కృష్ణవేణి కళాశాలలో సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలన్నారు. సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుందని అయన అన్నారు. ఇటీవల కాలంలో మహిళలు, పిల్లలను టార్గెట్ చేసుకుని సైబర్ నేరాలు పెరుగుతున్నాయన్నారు. ఇంటర్నెట్‌ను పరిమితికిమించి వాడకూడదని సూచించారు. సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి, డబ్బులు కాజేస్తున్నారన్నారు.ఆన్‌లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలను నమ్మరాదని, తెలియని మెసేజ్‌లపై క్లిక్ చేయరాదని తెలిపారు. సైబర్ నేరగాళ్లు మాయ మాటలు చెప్తూ బహుమతులు వచ్చాయని, లాటరీ తగిలిందని, లోన్లు ఇస్తామని, ఇతరత్రా ఆశచూపి ఆన్‌లైన్ ద్వారా డబ్బులకు ఎర వేస్తారని, అటువంటి వ్యక్తులు పంపే మెసేజ్‌లకు స్పందించ రాదని లక్ష్మీదేవి పల్లి ఎస్ఐ పి సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి ఎస్సై సంతోశ్, సైబర్ క్రైం సిబ్బంది , కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఎస్పీ ఆధ్వర్యంలో రమా బాయ్అంబేద్కర్ జయంతి

మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్ )– మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రమా బాయ్అంబేద్కర్ 127వ జయంతిని బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి నల్లగట్ల రఘు జిల్లా అధ్యక్షులు నడిపింటి మధు మాట్లాడుతూ మహా మహనీయురాలు త్యాగము ఎంతో గొప్ప పరిణామం ఆ మహనీయురాలు లేకపోతే భారతదేశానికి రాజ్యాంగం రాయడానికి గొప్ప వ్యక్తిని తయారు చేసి మనకు అందించిన మహనీయురాలు అని కొనియాడారు. అంబేద్కర్ రమాబాయి త్యాగాలను ప్రతిరోజు స్మరించుకుంటూ బతకాల్సిన అవసరం మనందరి బాధ్యత అని అన్నారు. ఆమె త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది ప్రజలందరికీ వాళ్ల త్యాగాలను ఏర్పాటు చేసిన అన్ని అవకాశాలను తెలియజేస్తూ వాళ్ళు ఏర్పాటు చేసిన అన్ని అవకాశాలను అనుభవిస్తున్న బహుజన కులాలన్నీ కూడా ఐక్యమై రాబోయే రోజుల్లో బహుజన రాజ్యాధికారం సాధించాలని వారి ఆశయాలు నెరవేర్చాలని బహుజన్ సమాజ్ పార్టీ కోరుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ బూర్గుల కరుణాకర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కేసు పాక కృష్ణ, జిల్లా ఈసీ మెంబర్ పాక వెంకటేశ్వర్లు, పినపాక నియోజకవర్గం అధ్యక్షుడు పీక మల్లికార్జున రావు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పాయం సింగరాజు, నియోజకవర్గ ఆర్గనైజ్ సెక్రెటరీ డబ్ల్యు.సి కుమార్, బీఎస్పీ నాయకులు కొప్పుల రాంబాబు , తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైబర్ క్రైమ్ పై అవగాహన



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్) పట్టణపరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై ఎస్సై శ్రీనివాస్ అవగాహన నిర్వహించారు. మొబైల్ భద్రత ,పెట్టుబడి మోసాలు, ఆన్లైన్ బెట్టింగులు, సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండేవిధంగా విద్యార్థులకు పలు సూచనలు సలహాలమిచ్చారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్. ఏఎస్ఐ మోహన్ సిబ్బంది పాల్గొన్నారు.

## దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు

గుండాల, సూర్య (మేజర్న్యూస్) – మండల పరిధిలోని సజ్జలబోడు గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ రమణ పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన వ్యక్తిపై గుండాల పోలీస్ స్టేషన్లో బుధవారం కేసు నమోదయింది. గుండాల ఎస్సై కిన్నెర రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం సజ్జలబోడు అంగన్వాడీ టీచర్ రమణపై అదే గ్రామానికి చెందిన ఈసం చలపతి అనే వ్యక్తి సోమవారం మధ్యాహ్నం ఆమె ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఆమెపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. బాధిత మహిళ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్టు ఎస్సై తెలిపారు.

## దేశవ్యాప్త కార్మిక– రైతు భారత్ బంద్ ను జయప్రదం చేయండి..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).**

ఈనెల 16న జరిగే భారత్ బంద్ లో కార్మికులు రైతులు, ఆటో కార్మిక సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని అఖిలపక్ష నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం అఖిలపక్ష నాయకులు సమావేశం నిర్వహించుకుని మాట్లాడుతూ కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ లక్షలాది కుటుంబాలను కలిసి శ్రామికుల ప్రచారం చేయాలని, ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల రైతు గ్రామీణ భారత్ బంద్ నిర్వహించాలని, రైతులు ట్రాక్టర్లు, ఎడ్లు, బండ్లు, అరకలు తీసుకొని రోడ్లపై నిరసన తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు షేక్ ఉమర్, జంగిలి వెంకటరత్నం, ధర్మయ్య, వెంకటేశ్వర్లు, కృష్ణ, సూర్యం, చారి, కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

